



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 215 పేజీలు : 8+8 ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి గురువారం 10 ఏప్రిల్ 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda

## తెలంగాణ కులగణన దేశానికి రోల్ మోడల్



- అణగారిన వర్గాలకోసమే మా పోరాటం:రాహుల్ గాంధీ
- కులగణన అంటే మోదీ ఎందుకు భయం
- తెలంగాణలో 90 శాతం అణగారివర్గాలే
- కులగణనకు కట్టుబడి ఉన్నాం
- ఎవరు ఎంతున్నారో తేలాల్సిందే
- కులగణనకు మోదీ, ఆర్ ఎస్ ఎస్ వ్యతిరేకం
- 99శాతం అణగారిన వర్గాల్లో %జజూ%లు, వ్యాపారులు ఒక్కరూ లేరు
- తెలంగాణలో కులగణన తేల్చాం
- తెలంగాణలో కులగణన ప్రజల పరిస్తితిని అంచనా వేసింది
- చిన్న చిన్న పనులతోనే 90 శాతం ప్రజలు బతుతుకున్నారు
- కులగణనతోనే ప్రజలకు ప్రభుత్వ సాయం
- తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్ ఇస్తున్నారు

**హైదరాబాద్ పెన్ పవర్:**అణగారిన వర్గాలకోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తున్నారు రాహుల్ గాంధీ. దేశవ్యాప్తంగా కులగణనకు కట్టుబడి ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో కులగణన చేపట్టాం.. తెలంగాణ కులగణన దేశానికి రోల్ మోడల్ అన్నారు రాహుల్ గాంధీ. దేశవ్యాప్తంగా కులగణను చేపట్టాలని పార్లమెంట్ లో ప్రధాని మోదీ సమక్షంలో లేవనెత్తాం..కులగణనకు మోదీ,

వివరాలు 2లో..

# మతాల మధ్య చిచ్చుపెట్టి..
# దేశాన్ని విభజించడమే మోదీ సిద్ధాంతం

- రాహుల్ అంటే మోదీకి భయం..అందుకే లోక్ సభలో మైక్ ఇవ్వలే:సీఎం రేవంత్‌రెడ్డి
- గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకిస్తూ మోదీ గాడ్సే సిద్దాంతాన్ని ప్రోత్సహిస్తున్నారు



**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్దాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. దేశ యువత ఏకం కావాల్సిన టైమొచ్చిందన్నారు. యువతకు గాంధీ బాటలో నడుస్తూ.. మోదీ, గాడ్సేలను ఓడించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అంటే ప్రధాని మోదీకి భయం..మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతడనే లోక్ సభలో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వలేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వంలో మోదీకి, అమిత్ షాకు ఉద్యోగాలు వచ్చాయి తప్పా.. నిరుద్యోగ యువతకు ఒక్క ఉద్యోగం కూడా రాలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు. నెహ్రూ నేతృత్వంలో పటేల్ నిజాం నుంచి తెలంగాణకు విముక్తి కలిగించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది సోనియాగాంధీ.. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అందుకే తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ గాడ్సే సిద్దాంతాలను సాగిస్తున్నారు. కాంగ్రెస్ గాంధీ సిద్దాంతాలను ముందుకు తీసుకెళ్తుంది.దేశ యువత ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన టైం వచ్చిందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశంలో మోదీ పాలన వైఫల్యం స్పష్టంగా కనిపిస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి. మోదీపాలన పూర్తిగా విఫలమయ్యారు. అందుకు మణిపూర్ సంక్షోభమే నిదర్శనమన్నారు. మోదీకి అధికారం కట్టబెడితే రైతులను మోసం చేశారని విమర్శించారు. మూడు రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను తెచ్చి రైతులను వంచించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా భారత్ జోడో యాత్ర నిర్వహించారు. యాత్రలో సందర్భంగా మహిళలు, యువత, రైతులకు అనేక హామీలు ఇచ్చారు. హామీలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నారు. రాహుల్ గాంధీ బాటలో తెలంగాణ ప్రభుత్వం సాగుతోందన్నారు. అందులో భాగంగా రైతులకు కిచ్చిన హామీలను నెరవేర్చిందన్నారు. ఏకకాలంలో రైతులకు 2లక్షల రుణమాఫీ చేసిందన్నారు.

## యావత్ తెలంగాణ ఇప్పుడు కేసీఆర్ వైపు చూస్తోంది



- ఈ నెల 27న వరంగల్ లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ
- ఏడాది కాంగ్రెస్ పాలనలో ఏవి పాలో, ఏవి నీళ్లో ప్రజలకు తెలిసిందన్న హరీశ్
- తెలంగాణను కేసీఆర్ నిలబెడితే, రేవంత్ పడగొట్టారని విమర్శలు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఈ నెల 27న వరంగల్ లో బీఆర్ఎస్ రజతో త్సవ సభకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతు న్నాయి. ఈ నేపథ్యంలో, మాజీ మంత్రి హరీశ్ రావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. యావత్ తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు కేసీఆర్ వైపు చూస్తోందని అన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో ఏవి పాలో, ఏవి నీళ్లో ప్రజలకు తెలిసిందని స్పష్టం చేశారు. ఆనాడు ఎల్ఆర్ఎస్ ఉచితం అని చెప్పారు... ఇప్పుడు డబ్బులు వసూలు చేస్తున్నారు అని హరీశ్ రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి పనితీరు గురించి చెప్పాలంటే మాటలకు ఎక్కువ, చేతలకు తక్కువ అని విమర్శించారు. రైతు బంధు, రుణమాఫీపై ముఖ్యమంత్రి చెప్పేవన్నీ

వివరాలు 2లో..

## బ్యాలెట్ బెస్ట్.. ఈవీఎంల విధానమే మోస పూరితం



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచంలోని అన్ని దేశాలు ఈవీఎం లను వదిలేసి బ్యాలెట్ వైపు వెళ్తున్నాయని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. ఇవాళ అహ్మదాబాద్ లో జరిగిన న్యాయ్ పథ్ కార్యక్ర ˇమంలో ఆయన మాట్లాడారు. ఈవీఎంల ద్వారా ఎన్నికలంటేనే మోస పూరితమని అన్నా రు. అన్ని దేశాలూ ఈవీఎంలను వీడుతుంటే మనం మాత్రం వాడుతున్నామని అన్నారు. బ్యాలెట్ కావాలని యువత ఉద్యమించేందుకు సిద్ధమవుతోందని అన్నారు.

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డిపై ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం

- ఇచ్చిన హామీలు అమలు చేయలేని అసమర్థ ముఖ్యమంత్రి అని విమర్శ
- చేతకానితనాన్ని కప్పిపుచ్చుకోవడం కోసం మోదీని గాడ్సేతో పోల్చారని వ్యాఖ్య
- తుమ్మితే ఊడిపోయే పదవిని కాపాడుకోవడం కోసం ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ఆగ్రహం



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని రేవంత్ రెడ్డి గాడ్సేతో పోల్చుతూ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. రేవంత్ రెడ్డి తన ఎన్నికల

వివరాలు 2లో..

## జగన్ ను లేకుండా చేయాలనే కుట్ర జరుగుతోంది

- జడ్ ప్లస్ సెక్యూరిటీలో ఉన్న జగన్ కు కనీస భద్రత కూడా కల్పించడం లేదన్న శ్రీకాంత్ రెడ్డి
- జగన్ ఇంటి వద్ద కూడా సరైన భద్రత లేదని విమర్శ
- జగన్ ను పులివెందుల ఎమ్మెల్యే అంటున్నారని అనితపై మండిపాటు
- అన్యాయంగా పనిచేస్తున్న పోలీసుల గురించే జగన్ మాట్లాడారని వ్యాఖ్య
- పలువురు ఐపీఎస్ లకు పోస్టింగ్ లు కూడా ఇవ్వలేదని విమర్శ



వివరాలు 2లో..

## తెలుగు రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త... గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకు గ్రీన్ సిగ్నల్

- హైదరాబాద్, అమరావతి మధ్య గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే
- తాజాగా రోడ్డు నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్
- ఏపీ, తెలంగాణ మధ్య కనెక్టివిటీని పెంచేందుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం



**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం రెండు తెలుగు రాష్ట్రాలకు శుభావార్త చెప్పింది. ఏపీ, తెలంగాణ మధ్య కనెక్టివిటీని పెంచేందుకు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మించాలని నిర్ణయించింది. హైదరాబాద్, అమరావతి మధ్య దీన్ని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగా తాజాగా రోడ్డు

వివరాలు 2లో..

## హైదరాబాద్ వాసులకు హెచ్చరిక.. నల్లాకు మోటారు పెడితే..రూ.5వేలు ఫైన్





**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ వాసులకు వాటర్ బోర్డు హెచ్చరికలు జారీ చేసింది. ఎవరైనా నల్లాకు మోటార్ బిగిస్తే తీవ్రమైన చర్యలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చింది. అలా చేస్తే మోటార్ సీజ్, కనెక్షన్ కట్ తో పాటు ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తామని వాటర్ బోర్డు ఎండీ అశోక్ రెడ్డి చెప్పారు. . నల్లాలకు మోటార్లు బిగించడం వల్ల వాటర్ సప్లయ్ సమయంలో ప్రెజర్ సమస్యలు తలెత్తుతున్నా యని చెప్పారు. ఎండాకాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నల్లా

వివరాలు 2లో..

- నల్లాలకు మోటార్లు బిగిస్తే జరిమానా, కనెక్షన్ కట్
- మోటార్‌ను సీజ్ చేస్తామని హెచ్చరించిన జలమండలి ఎండీ
- ఏప్రిల్ 15వ తేదీ నుంచి స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని అధికారులకు సూచన
- 'మోటార్ ఫ్రీ ట్యాప్ వాటర్' పేరుతో ప్రత్యేక ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేయాలన్న ఎండీ

## ట్రంప్ టారీఫ్‌లు దేశ ఆర్థికవ్యవస్థకు తీరని నష్టం



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రధాని మోదీపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో ప్రతీ వ్యవస్థపై మోదీ టీం దాడి చేస్తోందన్నారు. మోదీ 24 గంటలు దళితులు, ఆదీవాసీలు, ఓబీసీల గురించి మాట్లాడుతారు..కానీ చేసిందేమీ లేదన్నారు. అదానీ , అంబానీ కంపెనీల్లో పెద్ద పోస్టుల్లో ఒక్క దళితుడైనా ఉన్నాడా అని ప్రశ్నించారు. దేశంలో ప్రముఖ కంపెనీలన్నీ అదానీవే.. మోదీ మిత్రులకే దేశ సంపదను దోచిపెడుతున్నారని అన్నారు. ట్రంప్ తన స్నేహితుడు అని చెప్పుకుంటున్న మోదీకి.. టారీఫ్ లతో భారత్ పై దాడి చేస్తున్నా చూస్తూ కూర్చున్నారని

వివరాలు 2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం.. మాజీ ఐపీఎస్ ప్రభాకర్ రావు పాస్ పోర్టు రద్దు



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నిందితుడు అయిన మాజీ ఐఏఎస్ అధికారి ప్రభాకర్ రావు పాస్ పోర్టును కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. మరోవైపు ఇప్పటికే రెడ్ కార్నర్ నటీసు ప్రక్రియ మొదలైనట్లు హైదరాబాద్ సిటీ పోలీసులకు సీబీఐ సమాచారం అందించింది. ప్రస్తుతం

వివరాలు 2లో..

## పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు... కేంద్రంపై కేటీఆర్ ఆగ్రహం


- ఇంధన ధరల పెంపు ప్రజల జీవితాన్ని అతలాకుతలం చేసిందని విమర్శ
- పాక్ సహా వివిధ దేశాల కంటే పెట్రోల్ ధరలు మన దేశంలోనే ఎక్కువగా ఉన్నాయన్న కేటీఆర్
- అధిక ఆదాయం ఇస్తున్న రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చెలాయిస్తోందని విమర్శ

**హైదరాబాద్ పెన్ పవర్:**కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇంధన ధరల పెరుగుదల సామాన్య ప్రజల జీవనాన్ని



వివరాలు 2లో..

## ఐఏఎస్ అధికారి రొనాల్డ్ రాస్‌కు క్యాట్‌లో ఊరట.. తెలంగాణకే కేటాయింపు




- విభజన సమయంలో ఏపీకి కేటాయించిన డీవోపీటీ
- క్యాట్‌ను ఆశ్రయించి పదేళ్లు తెలంగాణలో విధులు నిర్వర్తించిన రొనాల్డ్ రాస్
- మరోసారి క్యాట్‌ను ఆశ్రయించడంతో రొనాల్డ్ రాస్‌కు అనుకూలంగా తీర్పు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# పవర్ కోసం ప్రతిపక్షాల పాకులాట

మూడేళ్లలో మేము పవర్ లోకి వస్తున్నాం . మీ సంగతి చూస్తాం.ఇంకా నాలుగేళ్ల టైముంది. కళ్ళు మూసుకుంటే నాలుగు రోజులగా అయిపోతాయి. మళ్లీ మనమే పవర్ లోకి వస్తాం .రాగానే వాళ్ల తోలు తీస్తాను. ఆ ఎస్ ఐ పేరు గుర్తుపెట్టుకోండి . మూడేళ్ల తర్వాత పవర్ లోకి రాగానే వాడిచేత మీకు సెల్యూట్ కొట్టిస్తా. తెలుగు రాష్ట్రాల్లో ఈమధ్య బాగా వినబడుతున్న మాటలు ఇవి. ఏపీలో వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి, తెలంగాణలో బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రతిరోజు మూడేళ్లలో పవర్ లోకి వచ్చేస్తాం రాగానే వాడి సంగతి చూస్తాం. వీడి సంగతి చూస్తాం . అది కట్టిస్తాం . ఇది పడగొడతాం అని హామీల మీద హామీలు ఇస్తున్నారు.లో ఉన్న ఈ పొలిటికల్ పార్టీల ధైర్యం ఏమిటో మాత్రం ఎవరికి అర్థం కావటం లేదు. క్యాడర్ లో ఊపు తేవడానికి , నమ్మకం కలిగించడానికి ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారా .? లేక అధికార పక్షాన్ని బెదిరించి మైండ్ గేమ్ ఆడుతున్నారా అన్నది జనంలో చర్చ నడుస్తోంది. ప్రభుత్వం చేస్తున్నది తప్పు అని అనిపిస్తే ఆ తప్పుని అడ్డుకోవడంపై విపక్షాలు దృష్టిపెట్టడం లేదు. మేము వచ్చాక అలా చేస్తాం, ఇలా చేస్తాం అని బెదిరించడం చాలా మామూలు అయిపోయింది. అంటే మూడేళ్ల తర్వాత వీళ్ళు వస్తే మళ్లీ పగ ప్రతీకారాలు కొనసాగుతాయన్నమాట.ఇప్పుడు వాళ్ళని వీళ్ళు వేసుకుంటారు. మూడేళ్ల తర్వాత వీళ్లు వాళ్ళని వెంటాడుతారు అన్నమాట. అధికారంలోకి వస్తే ఏం చేస్తాము అన్నది పొలిటికల్ పార్టీలేవి చెప్పడం లేదు. రెండు మూడేళ్లలో మేము అధికారంలోకి వచ్చేస్తున్నాం . మేము ఆ బుక్ లో రాస్తున్నాం ఈ బుక్ లో రాస్తున్నాం. రాగానే వాళ్ల సంగతి చూస్తాం. తెలుగు రాష్ట్రాల్లో అన్ని పార్టీలు ఒక రౌడీ గ్యాంగ్ లాగా తయారయ్యాయి. అసలు వీళ్ళ కాన్ఫిడెన్స్ ఏంటో అర్థం కాదు. ముఖ్యంగా ఏపీలో జగన్మోహన్ రెడ్డి కొత్త ప్రభుత్వం ఏర్పడిన ఆరో నెలలోనే మొదలుపెట్టేశారు. నెక్ట్స మనమే అధికారంలోకి వస్తాం. రాగానే వాళ్ల సంగతి చూస్తాం. ప్రభుత్వానికి నాలుగున్నర సంవత్సరాలు సమయం ఉంది.164 సీట్లు ప్రభుత్వానికి ఉన్నాయి. నాలుగేళ్ల తర్వాత ఏం జరుగుతుందో ఎవడికి ఏం తెలియదు. అసలు ప్రభుత్వం ఏర్పడి ఇంకా 9 నెలలు మాత్రమే అయింది. కానీ జగన్మోహన్ రెడ్డి అప్పుడే తొందరపడి పోతున్నాడు. నాలుగేళ్లలో మనమే అధికారంలోకి రాబోతున్నాం రాగానే . వాడి సంగతి తెలుస్తాను. వీడి సంగతి తెలుస్తాను అని హెచ్చరిస్తూ ఉంటారు. ముఖ్యంగా పోలీసు అధికారుల్ని%ెూ%. జగన్ పేరు పెట్టి మరి ఓ వీధి రౌడీలాగా వార్నింగ్ ఇస్తూ ఉంటారు.సరే కార్యకర్తలకు కాన్ఫిడెన్స్ నింపడానికి . మనం అధికారంలోకి రాబో తున్నాం ధైర్యంగా ఉండండి అని చెప్పొచ్చు. ప్రభుత్వాలు నిన్ను గాక మొన్న ఏర్పడ్డాయి. ఆంధ్రాలో గట్టిగా 9 నెలలు అవ్వలేదు.అప్పుడే జగన్ 2029 లో నేనే అధికారంలోకి వస్తానని పాట పాడుతున్నాడు. ఆయనకు అంత తొందర ఎందుకో అర్థం కాదు. అధికారం లేకుండా ఉండలేకపోతున్నాడా? లేక నిత్యం భ్రమల్లో%ెూ%. ఊహల్లో బతుకుతున్నాడఇక తెలంగాణ విషయానికొస్తే బి ఆర్ ఎస్ అంచనాలకు మించి ఓవర్ కాన్ఫిడెన్స్ తో ఉంది. రేవంత్ సర్కార్ వైఫల్యాలు బి ఆర్ఎస్ లో విశ్వాసాన్ని నింపేసేయ్. ఎన్నికలకు ఇంకా మూడున్నర సంవత్సరాలు సమయం ఉంది. అయినా సరే టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆగలేకపోతున్నారు. అసలు రేపు ఎల్లుండో ఎన్నికలు జరిగిపోతున్నట్టతాము తిరిగి అధికార పీఠాల్లోకి ఎక్కి కూర్చున్నట్లు వీరావేశంతో హామీలు ఇస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పక్కనే ఉన్న 400 ఎకరాల ప్రభుత్వ స్థలం విషయంలో ఒక పక్క ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం వివరణ ఇస్తుండగానే . మరోవైపు కేటీఆర్ కాంగ్రెస్ ఏం మాయ చేసినా సరే అక్కడ స్థలాలు ఎవరూ కొనవద్దు. మరో మూడు ఏళ్లలో మన ప్రభుత్వం వస్తుంది ఆ స్థలాన్ని మేము వెనక్కి లాక్కుంటాం అని హెచ్చరిస్తారు. ఆ 400 ఎకరాలు మన ప్రభుత్వం ఎకో పార్క్ కట్టిస్తుంది హామీ ఇచ్చేస్తారు.ఆంధ్ర, తెలంగాణలో ప్రతిపక్షాల ధైర్యం ఏంటో అర్థం కాదు. గతంలో ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నాము. ముఖ్యమంత్రిగా పని చేసాము. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాము. మర్యాదగా మాట్లాడాలి. అన్న ధ్యాస ఏ కొసానా లేదు. మూడేళ్లలో మేం అధికారంలోకి వస్తున్నాము. నాలుగేళ్లలో పవర్ లోకి వస్తాము. వాడి తోలు తీస్తాము. వీడు తోలు తీస్తాము. ఆ బుక్ లో రాస్తున్నాము ఈ బుక్ లో ఎక్కిస్తున్నాము . ఇలా ఒక రౌడీ గ్యాంగులు తరహాలో హెచ్చరికలు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రతీకార రాజకీయాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతుంది.దీనికి ప్రధాన కారణం ఏ ప్రభుత్వమైనా ఐదేళ్లకు మించి ఉన్నదని అందరి నమ్మకం. వేలకోట్ల రూపాయలు అప్పులు తెచ్చి సంక్షేమ పథకాల అమలు చేస్తూ . ప్రజలను సంతృప్తి పరచలేక కచ్చితంగా ప్రభుత్వంలో ఉన్న ఏ పార్టీ అయినా ఐదేళ్లకు ఓడిపోక తప్పదు . కనుక జనం ప్రచారం న్యాయంగా మళ్ళీ మనకే ఓటేస్తారు . అందుకే అధికారం మనకు వచ్చేస్తుంది అనే ధీమాతో . ఓడిపోయిన మరుసటి రోజు నుంచే సిగ్గు ఎగ్గు లేకుండా మళ్లీ మనదే అధికారం అని చెప్పు తిరుగుతుంటాయి పార్టీలు. అసలు ప్రజలు మనల్ని ఎందుకు ఓడించారు . వేరే వాళ్ళకి ఎందుకు అధికారమిచ్చారు అన్న సమీక్ష చేయకుండా ప్రభుత్వాలకి ఏడాది నిండకుండానే వీళ్లు వచ్చే ఎన్నికల్లో మాదే అధికారంలో ప్రకటనలు చేస్తున్నారు.

# తెలంగాణ కులగణన దేశానికి రోల్ మోడల్

- మొదటి పేజీ తరువాయి
ఆర్ ఎస్ ఎస్ పూర్తిగా వ్యతిరేకిస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. కులగణన అంటే మోదీకి ఎందుకు అంత భయం అని రాహుల్ గాంధీ అన్నారు. దేశంలో ఎవరు ఎంత శాతం ఉన్నారో తేలితేగానీ అణగారిన వర్గాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతాయని రాహుల్ గాంధీ అన్నారు.

తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ కులగణన చేపట్టింది. కులగణన తెలంగాణ ప్రజల పరిస్థితిని అంచనా వేసింది. చిన్న చిన్న పనులతోనే 90 శాతం మంది ప్రజలు బతుకుతున్నారు. 99శాతం అణగారిన వర్గాల్లో ఒక్కరూ కూడా %జజుూ%లు, వ్యాపారులు లేరని అన్నారు. కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు. కులగణనతో ప్రజలకు ప్రభుత్వ సాయం అందుతుందన్నారు రాహుల్ గాంధీ.

ప్రధాని మోదీపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో ప్రతీ వ్యవస్థపై మోదీ టీం దాడి చేస్తోందన్నారు. మోదీ 24 గంటలు దళితులు, ఆదీవాసీలు, ఓబీసీల గురించి మాట్లాడుతారు.. కానీ చేసిందేమీ లేదన్నారు. అదానీ , అంబానీ కంపెనీల్లో పెద్ద పోస్టుల్లో ఒక్క దళితుడైనా ఉన్నాడా అని ప్రశ్నించారు. దేశంలో ప్రముఖ కంపెనీలన్నీ అదానీవే.. మోదీ మిత్రులకే దేశ సంపదను దోచిపెడుతున్నారని అన్నారు.

ట్రంప్ తన స్నేహితుడు అని చెప్పుకుంటున్న మోదీకి.. టారీఫ్ లతో భారత్ పై దాడి చేస్తున్నా చూస్తూ కూర్చున్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. 26 శాతం సుంకాలు విధించినా మోదీ ఎందుకు సైలెంట్ గా ఉన్నారని ప్రశ్నించారు. ట్రంప్ సుంకాలతో దేశ ఆర్థిక వ్యవస్థ తీరని నష్టంఅన్నారు రాహుల్ గాంధీ. ఇక మోదీ నేతృత్వంలోని బీజేపీ ఎలా గెలిచిందో మహారాష్ట్ర ప్రజలను అడిగితే తెలుస్తుందన్నారు రాహుల్ గాంధీ. మహారాష్ట్ర ఓటర్ లిస్ట్ ఇవ్వమని ఈసీని కోరితే ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ ఖూని చేసిందన్నారు.

## రేవంత్ రెడ్డిపై ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి
హామీలను నెరవేర్చలేని అసమర్థ ముఖ్యమంత్రి అని విమర్శించారు. తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే ఆయన మోదీని గాడ్సేతో పోల్చారని అన్నారు. తుమ్మితే ఊడిపోయే పదవిని కాపాడుకోవడం కోసం ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇలాంటి వ్యాఖ్యలతో ప్రజల దృష్టిని మరల్చడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందని అన్నారు. ముఖ్యమంత్రి పదవిని కాపాడుకోవడం కోసం ఆయన స్థాయికి మించి అర్థంపర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు.

బీజేపీని అడ్డుకోవడం నెహ్రూ–ఇందిరా–రాజీవ్–సోనియా–రాహుల్ గాంధీ కుటుంబానికే సాధ్యం కాలేదని, ఇక గాంధీ కుటుంబం మోచేతి నీళ్లు తాగే రేవంత్ వల్ల ఏమవుతుందని ఎద్దేవా చేశారు.

## బ్యాలెట్ బెస్ట్.. ఈవీఎంల విధానమే మోస పూరితం

- మొదటి పేజీ తరువాయి
రాజ్యాంగ వ్యవస్థలను కేంద్ర ప్రభుత్వం నియంత్రిస్తోందని ఆరోపించారు. మొన్న జరిగిన మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో మోసం ద్వారా ఎన్డీఏ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అధికార పార్టీకి మేలు చేకూర్చేలా ఎన్నికల కమిషన్ వ్యవహరిస్తోందని విమర్శించారు. "మహారాష్ట్రలో ఏం జరిగింది. మేము ఈ అంశాన్ని ప్రతిచోటా లేవనెత్తాం. రాహుల్ గాంధీ ఈ అంశాన్ని బలంగా లేవనెత్తారు. వారు ఎలాంటి ఓటర్ల జాబితాను తయారు చేశారు. మహారాష్ట్ర ఎన్నికలు ఒక మోసం. హర్యానాలో కూడా అదే జరిగింది" అని అన్నారు. బీజేపీ 90% సీట్లు గెలుచుకుందని, ఇంతకు ముందు ఎప్పుడూ ఇలా జరగలేదన్నారు. పదకొండేండ్లుగా అధికార పార్టీ మోసానికి పాల్పడుతోందని, రాజ్యాంగ వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకొని పాలన కొనసాగిస్తోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని అంతమొందించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, తన అనుకూల పెట్టుబడి దారుల కోసమే మోదీ ప్రభుత్వం పనిచేస్తోందని ఆరోపించారు. కొంతమంది ఆశ్రిత పెట్టుబడిదారులకు వనరులను అప్పగించడమే ప్రభుత్వం లక్ష్యమన్నారు.

ఈ ధోరణి ఇలాగే కొనసాగితే మోదీ ప్రభుత్వం దేశాన్ని అమ్మేసి వెళ్లిపోతుందని ఆరోపించారు. మత తత్వాన్ని రెచ్చగొట్టేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఐదు వందల ఏండ్ల క్రితం జరిగిన ఘటనలను లేవనెత్తుతున్నారని అన్నారు. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని పెంచడం,

ఎల్‌పిజి సిలిండర్ ధరను పెంచడాన్ని ఖర్గే తప్పుపట్టారు. అంతకుముందు, ఫిబ్రవరి 2023 రాయ్‌పూర్ సమావేశాల తర్వాత మరణించిన కాంగ్రెస్ సభ్యులకు నివాళులు అర్పిస్తూ కాంగ్రెస్ సంతాప తీర్మానాన్ని ఆమోదించింది.

గత ఏడాది డిసెంబర్‌లో మరణించిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు పార్టీ ఘనంగా నివాళులర్పించింది. సమావేశంలో ఏఐసీసీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, కేసీ వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ తదితరులు హాజరయ్యారు.

## పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు... కేంద్రంపై కేటీఆర్ ఆగ్రహం

- మొదటి పేజీ తరువాయి
దుర్భరం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వంటి దేశాలతో పోలిస్తే మన దేశంలోనే పెట్రోల్ ధరలు అధికంగా ఉండటం శోచనీయమని అన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి కేటీఆర్ లేఖ రాశారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ధరలను తగ్గించకపోవడం విమర్శలకు తావిస్తోందని అన్నారు. కేంద్రం విధిస్తోన్న సెస్సుల కారణంగా రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. 'మినిమం గవర్నమెంట్, మ్యాగ్జిమమ్ గవర్నెన్స్' అనేది కేవలం నినాదంగా మిగిలిపోయిందని, 'మ్యాగ్జిమమ్ ట్యాక్సేషన్, మినిమమ్ రిలీఫ్' అన్న చందంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన ఎద్దేవా చేశారు.పెట్రోల్ ధరలను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు.

పన్నుల రూపంలో రాష్ట్రాలకు రావాల్సిన న్యాయమైన వాటాను ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. దేశ ఆర్థికాభివృద్ధికి తెలంగాణ రాష్ట్రం గణనీయంగా సహకరిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో అరకొర నిధులతో నెట్టుకురావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. అధిక ఆదాయం సమకూరుస్తున్న రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చెలాయిస్తోందని ఆరోపించారు.

## జగన్ ను లేకుండా చేయాలనే కుట్ర జరుగుతోంది

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ను లేకుండా చేయాలని చూస్తున్నారంటూ ఆ పార్టీ నేత గడికోట శ్రీకాంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. జగన్ పర్యటనల్లో భద్రతా వైఫల్యాలు కనిపిస్తున్నాయని అన్నారు. జడ్ ప్లస్ రక్షణలో ఉన్న జగన్ కు కనీస భద్రత కూడా కల్పించడం లేదని విమర్శించారు. జగన్ ను లేకుండా చేయాలనే లక్ష్యంతో కుట్రపూరితంగా ఇలా చేస్తున్నారని అన్నారు. జగన్ ఇంటి దగ్గర కూడా సరైన భద్రతను కల్పించడం లేదని మండిపడ్డారు. ఒక మాజీ ముఖ్యమంత్రిగా, ప్రతపక్ష నేతగా, ఒక పార్టీ అధ్యక్షుడిగా జగన్ ను చూడటం లేదని విమర్శించారు. జగన్ పర్యటనల గురించి ముందస్తు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదని శ్రీకాంత్ రెడ్డి విమర్శించారు. మండలానికి ఒకరిని చంపితే కానీ భయం రాదనే విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. అన్యాయంగా వ్యవహరిస్తున్న పోలీసుల గురించి మాత్రమే జగన్ మాట్లాడారని... నిజాయతీగా పనిచేసే పోలీసులకు తాము సెల్యూట్ చేస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ముగ్గురు డీజీ స్థాయి అధికారులకు పోస్టింగ్ లు ఇవ్వకుండా వేధిస్తున్నారని అన్నారు. పలువురు ఐపీఎస్ లకు పోస్టింగ్ లు

ఇవ్వలేదని... దాదాపు 200 మంది పోలీసు అధికారులను వీఆర్ లో పెట్టారని మండిపడ్డారు. దీనిపై పోలీసు సంఘాల నేతలు మాట్లాడాలని అన్నారు. 11 వందల మంది పోలీసులతో జగన్ పర్యటనకు భద్రత ఏర్పాటు చేశామని హోం మంత్రి అనిత చెప్పడం కరెక్ట్ కాదని చెప్పారు. మాట్లాడితే పులివెందుల ఎమ్మెల్యే అని అనిత అంటున్నారని... ఆయన ఒక మాజీ ముఖ్యమంత్రి అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. డ్రామాలు చేయాల్సిన అవసరం తమకు లేదని... జగన్ వచ్చిన హెలికాప్టర్ ను జనాలు ఎలా చుట్టుముట్టారో చూడాలని చెప్పారు.

## యావత్ తెలంగాణ ఇప్పుడు కేసీఆర్ వైపు చూస్తోంది

- మొదటి పేజీ తరువాయి
అబద్ధాలేనని ధ్వజమెత్తారు. కేసీఆర్ తెలంగాణను నిలబడితే, రేవంత్ రెడ్డి పడగొట్టారని హరీశ్ రావు పేర్కొన్నారు. జీఎస్టీ వాటా తగ్గిందంటే అందుకు కారణం రేవంత్ రెడ్డేనని ఆరోపించారు. ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయింది... రేవంత్ రెడ్డి పాలన అంతా సగం సగం... ఆగం ఆగం అని విమర్శించారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం.. మాజీ ఐపీఎస్ ప్రభాకర్ రావు పాస్ పోర్టు రద్దు

- మొదటి పేజీ తరువాయి
ప్రభాకర్ రావు అమెరికాలో ఉన్నారు. వైద్య చికిత్స కోసం వెళ్లిన ప్రభాకర్ రావు అక్కడే ఉండిపోయారు. మాజీ పోలీసుల అధికారి ప్రభాకర్‌రావు పాస్‌పోర్ట్ రద్దు చేసింది పాస్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా. ఈ విషయాన్ని హైదరాబాద్ పోలీసులకు తెలిపారు. కీలక నిందితుడుగా ఉన్న ప్రభాకర్ రావు పాస్‌పోర్ట్ రద్దు కావడంతో అమెరికాలో ఆయనకు గ్రీన్‌కార్డు నిరాకరించినట్టు తెలుస్తోంది.అమెరికా కాన్సులేట్–విదేశీ వ్యవహారాల శాఖ సహకారంతో ఆయన్ని ఇండియాకు రప్పించేందుకు ప్రయత్నాలు తీవ్రతరం చేశారు హైదరాబాద్ పోలీసులు. పాస్‌పోర్టు రద్దు కావడంతో ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆయన ఇండియాకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## హైదరాబాద్ వాసులకు హెచ్చరిక.. నల్లాకు మోటారు పెడితే..రూ.5వేలు ఫైన్

- మొదటి పేజీ తరువాయి
నీటి సరఫరాలో ప్రెజర్ సమస్యలపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. వాటికి చెక్ పెట్టేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఏప్రిల్ 15 నుంచి వాటర్ బోర్డు స్పెషల్ డ్రైవ్ చేపడుతుందని తెలిపారు. హైదరాబాద్ ప్రజలు నీటిని వృథా చేయకుండా తాగునీటి అవసరాలకు మాత్రమే వినియోగించాలన్న ఎండీ అశోక్ రెడ్డి కోరారు.

## ట్రంప్ టారీఫ్‌లు దేశ ఆర్థికవ్యవస్థకు తీరని నష్టం

- మొదటి పేజీ తరువాయి
రాహుల్ గాంధీ విమర్శించారు. 26 శాతం సుంకాలు విధించినా మోదీ ఎందుకు సైలెంట్ గా ఉన్నారని ప్రశ్నించారు. ట్రంప్ సుంకాలతో దేశ ఆర్థిక వ్యవస్థ తీరని నష్టంఅన్నారు రాహుల్ గాంధీ. ఇక మోదీ నేతృత్వంలోని బీజేపీ ఎలా గెలిచిందో మహారాష్ట్ర ప్రజలను అడిగితే తెలుస్తుందన్నారు రాహుల్ గాంధీ. మహారాష్ట్ర ఓటర్ లిస్ట్ ఇవ్వమని ఈసీని కోరితే ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ ఖూని చేసిందన్నారు.

## తెలుగు రాష్ట్రాలకు కేంద్రం శుభవార్త... గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకు గ్రీన్ సిగ్నల్

- మొదటి పేజీ తరువాయి
నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డీపీఆర్‌లు సిద్ధం చేసి పనులు ప్రారంభించనుంది. అటు, త్వరలోనే అమరావతి రింగ్ రోడ్డు ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ ఆర్‌ఆర్‌కు ఉత్తరభాగం నుంచి హైవే నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం.

## ఐఏఎస్ అధికారి రొనాల్డ్ రాస్‌కు క్యాట్‌లో ఊరట.. తెలంగాణకే కేటాయింపు

**పెన్ పవర్ డెస్క్:**సీనియర్ ఐఏఎస్ అధికారి రొనాల్డ్ రాస్‌కు సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ (క్యాట్)లో ఊరట లభించింది. ఆయన తెలంగాణ రాష్ట్రంలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. విభజన సమయంలో రొనాల్డ్ రాస్‌ను డీవోపీటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించింది. క్యాట్‌ను ఆశ్రయించి దాదాపు పదేళ్ల పాటు తెలంగాణలోనే విధులు నిర్వర్తించారు. అయితే, గత ఏడాది డీవోపీటీ తిరిగి కొంతమంది ఐఏఎస్‌లను ఏపీకి కేటాయించింది. డీవోపీటీ ఆదేశాల మేరకు రొనాల్డ్ రాస్ గత ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో రిపోర్టు చేశారు.అయితే, తనను తెలంగాణలోనే కొనసాగించాలంటూ ఆయన మరోసారి క్యాట్‌ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారించిన క్యాట్ తెలంగాణలో కొనసాగేలా ఉత్తర్వులు జారీ చేసింది.క్యాట్‌లో ఏఐఎస్ అధికారి శివశంకర్ కంటెంప్ట్ పిటిషన్

క్యాట్ ఆదేశాలను డీవోపీటీ అమలు చేయడం లేదంటూ ఐఏఎస్ అధికారి శివశంకర్ క్యాట్‌లో పిటిషన్ దాఖలు చేశారు. శివశంకర్‌ను ఏపీకి కేటాయించాలని, నాలుగు వారాల్లో ఉత్తర్వులు జారీ చేయాలని డీవోపీటీని క్యాట్ ఆదేశించింది. డీవోపీటీ ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో ఆయన మరోసారి క్యాట్‌ను ఆశ్రయించారు. డీవోపీటీ గడువు కోరడంతో నాలుగు వారాల్లో ఉత్తర్వులు ఇవ్వాలని మరోసారి క్యాట్ ఆదేశించింది.

## నెంబర్ వన్ శ్రీధర్ రావు మీద భూ కబ్జా కేసు




**హైదరాబాద్: పెన్ పవర్:** వాల్గో ఇన్ఫ్రా సంస్థ సీఈఓ గుంటి శ్రీధర్ రావు అలియాస్ నెంబర్ వన్ శ్రీధర్ రావుపై భూకబ్జా కేసు నమోదయింది. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 2 చెక్ పోస్ట్ సమీపంలో రూ.12 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలం కబ్జా చేసినట్లు ఆరోపణ. 288 గజాల ప్రభుత్వ స్థలం ఆక్రమించినట్లు పిర్యాదు. తనకి కర్ణాటక సీఎం తో పాటు అనేక మంది సీఎం లతో స్నేహం ఉందంటూ రెవెన్యూ అధికారులను దబాయించినట్లు సమాచారం. అక్రమణలను కూల్చివేసి నెంబర్ వన్ శ్రీధర్ రావు తో పాటు కాంట్రాక్టర్ మీద షేక్ పేట తహశీల్దార్ అనితారెడ్డి. ఫిర్యాదు చేసారు. దాంతో జూబ్లీహిల్స్ పోలీసులు పలు సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసారు. ప్రముఖులతో ఫోటోలు..ఖరీదైన కార్లలో తిరిగే శ్రీధర్ రావు.తన కార్లకు నెంబర్ వన్ పెట్టుకోవడంతో నంబర్ వన్ శ్రీధర్ గా ప్రచారం పోందారు.

## చౌటుప్పల్‌లో రెచ్చిపోయిన అంతరాష్ట్ర దొంగలు - రాజస్థాన్‌లో చిక్కిన వైనం

“యాదాద్రి భువనగిరి జిల్లాలో అంతరాష్ట్ర దొంగల ఆట కట్టించారు చౌటుప్పల్ పోలీసులు. గత నెలలో చౌటుప్పల్ బాలాజీ కిరాణా షాపులో జరిగిన దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. షట్టర్ తాళాలు పగలగొట్టి ఏడు కాటన్ల సిగరెట్ డబ్బాలను ఎత్తుకెళ్లిన అంతరాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. గత నెలలో చౌటుప్పల్‌లోని బాలాజీ కిరాణా షాపులో గుర్తుతెలియని దుండగులు షట్టర్ పగలగొట్టి సుమారు లక్షల రూపాయల విలువైన సిగరెట్లను చోరీ చేశారు. బాధితుడు కృష్ణ మూర్తి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో, నిన్న దండు మల్కాపురం వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా, అనుమానాస్పదంగా ఉన్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వీరు రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన అంతరాష్ట్ర దొంగల ముఠా అని తేలింది. పోలీసులు వీరి వద్ద నుంచి సుమారు 10 లక్షల రూపాయల విలువైన సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. దొంగతనానికి ఉపయోగించిన ఐ20 కారును కూడా పోలీసులు సీజ్ చేశారు. ఈ ముఠా పలు రాష్ట్రాల్లో చోరీలు చేస్తున్నారని, వీరిపై ఇదివరకే తొమ్మిది కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. పట్టుబడిన నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుపై చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ మరిన్ని వివరాలు వెల్లడించారు.

## అంతా జగన్నాటకమే..

### హెలికాప్టర్ వివాదంపై హోం మంత్రి ఫైర్

**విశాఖపట్నం, ఏప్రిల్ 9: పెన్ పవర్:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి డ్రామాలాడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజలు 11 సీట్లతో తీర్పిచ్చినా సిగ్గు రాలేదా అంటూ ఫైర్ అయ్యారు. గతంలో ఐపీసీ కన్నా వైసీపీ కోడ్ అమలైందన్నారు. రాప్తాడు నియోజకవర్గానికి వెళ్తున్న జగన్మోహన్ రెడ్డికి అక్కడి పరిస్థితుల దృష్ట్యా 1100 మంది పోలీసులతో రక్షణ ఇచ్చామన్నారు. 250 మంది పోలీసులు హెలిపాడ్ వద్ద ఉన్నారని తెలిపారు. వీఐపీని తీసుకువెళ్లడానికి వీలుకాని హెలికాప్టర్ 15 నిమిషాల్లో ఎలా ఎగిరి వెళ్లిందని ప్రశ్నించారు. ప్లాన్ ప్రకారం ఇదంతా చేశారని అనిపిస్తోందని... వీటన్నింటి పైన విచారణ కొనసాగుతుందని తెలిపారు.

మాట్లాడితే లా అండ్ ఆర్డర్ లేదు లా అండ్ ఆర్డర్ లేదు అంటున్నారని.. గతంలో చంద్రబాబు బయటికి రాకుండా అడ్డుకున్నారని.. ఎయిర్‌పోర్టుల్లో గుండాలను పెట్టి, అడ్డుకున్నారని గుర్తుచేశారు. పార్టీ కార్యాలయాల మీద దాడులు చేయించారని.. ఇలాంటివన్నీ చేసింది జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. కస్టోడియల్ టార్చర్ అనేది జగన్మోహన్ రెడ్డి సంస్కృతి అని.. తమది కాదని స్పష్టం చేశారు. గతంలో జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించినందుకు తమ మీద అనేక మంది మీద కేసులుపెట్టారన్నారు. పులివెందుల ఎమ్మెల్యేగా వన్ ప్లస్ వన్ సెక్యూరిటీ ఇవ్వాలని.. కానీ ఒక మాజీ ముఖ్యమంత్రిగా జగన్‌కు జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇస్తున్నామని చెప్పారు. ఇవ్వాల్సిన భద్రత కన్నా ఎక్కువ భద్రత ఇస్తున్నామని వెల్లడించారు.

పోలీసుల బట్టలు ఊడదీస్తామంటూ మాట్లాడే పద్ధతి సరియైనదేనా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో 2526 హత్యలు జరిగాయని.. అక్కడికి వెళ్తామన్నా కూడా.. తాము ప్రొటెక్షన్ ఇస్తామని తెలిపారు. ఎవరైనా పోలీస్ డిపార్ట్‌మెంట్ మీద శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడినా, పోస్టులు పెట్టినా తగిన విధంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భద్రతా వైఫల్యం ఆరోపణలపై హోం మంత్రిగా తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ స్వయంగా మీటింగ్ పెట్టి.. పార్టీ నిర్ణయాన్ని, ప్రభుత్వం నిర్ణయాన్ని గౌరవించాలని.. ఎవరు బయటకు రావద్దని పిలుపునిచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా హోంమంత్రి అనిత గుర్తు చేశారు.

## వెలిగొండ పనులు వేగవంతం మంత్రి నిమ్మల రామానాయుడు

**అమరావతి పెన్ పవర్:**

వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతిపై, అమరావతి సచివాలయంలో, ఇరిగేషన్ అధికారులతో, మంత్రి నిమ్మల రామానాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సాయిప్రసాద్, ఈఎన్సీ వెంకటేశ్వరరావు, ప్రాజెక్టు సిఈ, ఎస్ఈ, ఈఈలు, డిఈఈలు మరియు ఎజెన్సీల ప్రతినిధులు హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ వెలిగొండ పై చంద్రబాబు ప్రత్యేక శ్రద్ద పెట్టారు. 2026 జూన్ కల్లా వెలిగొండ రిజర్వాయర్ ను నింపి, ఆయకట్టు రైతులకు నీరందించే లక్ష్యంతో పని చేయమని చంద్రబాబు సూచించారు. జగన్ వెలిగొండను పూర్తి చేసినట్లుగా, జాతికి అంకితం అంటూ, మోసం, దగాతో జనాల్ని భ్రమింపచేశాడని అన్నారు.

జగన్ ప్రపంచంలో ఎనిమిదో వింత. చేయని పనులు కూడా చేశామని చెప్పుకోవడంలో తనకు తానే సాటి. 30 ఏళ్ళ క్రితం తాను ప్రారంభించిన వెలిగొండ ప్రాజెక్టు, ఇంకా పూర్తవ్వకపోవడం పై చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితులకు 880 కోట్లు పరిహారం అందించాల్సి ఉండగా, జగన్ ఒక్క రూపాయి పరిహారం అందించలేదు. వెలిగొండ పూర్తవ్వాలంటే ఇంకా 4వేల కోట్లు కావాల్సి ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, ఆగిపోయిన వెలిగొండ ప్రాజెక్టు పనులను పునరుద్దరించాం. టన్నెల్ లో ఉన్న టిబిఎం మెషిన్ తొలగించడానికి కోర్టు కేసు ఉన్న నేపథ్యంలో, బైపాస్ టన్నెల్ నిర్మాణం, సాధ్యా సాధ్యాలపై చర్చిస్తున్నాం. హెడ్ రెగ్యులేటర్, టన్నెల్స్, ఫీడర్ కెనాల్, పునరావాస కాలనీల నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నామని అన్నారు.

# గ్యాస్ సిలెండర్ రేట్లు పెంచడం అమానుషం...



**బద్వేలు పెన్ పవర్:** గ్యాస్ సిలెండర్ రేట్లు పెంచడం అమానుషమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.సామాన్యుడి వంటింట్లో గ్యాస్ ధరలు మంటలుపుట్టిస్తున్నాయన్నారు. గత కొన్ని రోజులుగా వాణిజ్య సిలెండర్ ధరలను పెంచుతూ వస్తున్న ప్రభుత్వం తాజాగా గృహ వినియోగ దారులకు వాత పెట్టిందన్నారు. వంట గ్యాస్ ధరను కేంద్రం రూ 50 పెంచి పేద,సామాన్య జనం నడ్డి విడిచిందన్నారు. ఉజ్వల్ యోజన పథకం క్రింద అందచేసే సిలెండర్ పై కూడా రూ 50 భారాన్ని మోపారాన్నారు.సామాన్య, మధ్య తరగతి ప్రజలకు గ్యాస్ ధరలు భారం అవుతున్నాయన్నారు.14.2 కేజీల ఎల్ పి జి గ్యాస్ సిలెండర్ ధర రూ 853 నుంచి రూ 903కు చేరిందన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న సామాన్యుడిపై మూలిగేనక్కపై తాటిపండు పడ్డట్టు సిలెండర్ రేటు పెంచడం భారంగా మారిందన్నారు.కూరగాయల ధరల నుంచి కిరాణా సరుకుల వరకు ధరలు పెరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో భాగంగా ప్రవేశపెట్టిన దీపం-2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు చాలామందికి

అందడం లేదన్నారు. ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేయనున్నట్టు ప్రకటించారని, ముందుగా వినియోగదారులు సిలిండర్ ధర ఏజెన్సీలకు చెల్లించాలని, రెండు రోజుల్లో ఆ డబ్బులు మొత్తం సబ్సిడీ కింద వినియోగదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారన్నారు.ఈ మేరకు తొలివిడత కింద ఇప్పటివరకూ ముప్పై, నలభై శాతం మందికి సిలిండర్ రాయితీ డబ్బులు వారి ఖాతాకు జమ కాలేదన్నారు.తొలి సిలిండర్ సరఫరాకు మార్చి 31 న గడువు ముగిసిందని, ఏప్రిల్ 1 నుంచి రెండవ సిలెండర్ పంపిణీ పక్రియ మొదలైందన్నారు. మొదటి సిలిండర్ సబ్సిడీ తమకు వర్తిస్తుందో లేదోనని మిగిలిన గ్యాస్ వినియోగ దారులు ఆందోళనచెందుతున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

దేశంలోనే అత్యధికంగా పెట్రోల్
,డీజిల్ రేట్లు మన రాష్ట్రంలోనే...

దేశంలోనే అత్యధికంగా పెట్రోల్ ,డీజిల్ రేట్లు మన రాష్ట్రంలోనే అధికంగా ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లో లీటర్ పెట్రోల్ ధర రూ 109.22, కర్ణాటక లో లీటర్ పెట్రోల్ ధర 102.92, తమిళనాడు లో లీటర్ పెట్రోల్ ధర రూ 101.84 ఉందన్నారు. పొరుగు రాష్ట్రాలలో మనకంటే తక్కువ రేట్లు వున్నాయన్నారు. అన్ని రాష్ట్రాల కన్నా డీజిల్,పెట్రోల్ ధరలు రూ 10 తగ్గి ఉండేలా చేస్తామని కూటమి పెద్దలు ఎన్నికల సమయంలో చెప్పారని, ఆ మేరకు కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

## ఏకాత్మత మానవతావాదం, అంత్యోదయ స్ఫూర్తితో బిజెపి కొనసాగుతుంది

**కరీంనగర్: పెన్ పవర్:** ఏకాత్మత మానవత వాదం, అంత్యోదయ స్ఫూర్తితో బిజెపి కొనసాగుతుందని, దేశంలో ఏ పార్టీకి లేని విధానం, సిద్ధాంతం బిజెపికే ఉన్నాయని, ఆ పార్టీ అనుసరించిన విధానాలు మార్గాలతోనే ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన నెంబర్ వన్ పార్టీగా భారతీయ జనతా పార్టీ అవతరించిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం రోజున గంగాధర బిజెపి క్రియాశీలక సభ్యుల సమావేశం మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ

దేశ హితం కోసం పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమేనన్నారు. ఏకాత్మత మానవతావాదం , అంత్యోదయ భావనతో ప్రేరణ పొందిన బిజెపి, ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో వివిధ రాష్ట్రాల్లోని సంకీర్ణ ప్రభుత్వాలతో కలిసి అంత్యోదయ మార్గంలో నిరంతరం ముందు కొనసాగుతుందన్నారు.

చిట్ట చివరి పేదల సంక్షేమం

అభివృద్ధి లక్ష్యంగా అంత్యోదయ విధానం తో ఏకత్మత మానవతావాదం ఆచరణగా , జాతీయ వాదమే సిద్ధాంతంగా కొనసాగుతున్న ఏకైక పార్టీ బిజెపి యే అన్నారు. 44 ఏళ్ల కటోర సినిమా పోరాటం త్యాగాలతో పార్టీ స్థాయికి ఎదిగిందని, ఈ స్థాయికి పార్టీని తీసుకురావడానికి ఎంతోమంది మహానుభావులు విశేష కృషి చేశారని, వారు పార్టీకి చేసిన సేవలు మరువలేనివన్నారు. సబ్ కా సాత్ , సబ్ కా వికాస్ ధ్యేయంగా పనిచేస్తున్న మోడీ ప్రభుత్వ పాలనపై దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ ఎంతో విశ్వాసం ఉందని, అందుకే వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలు , ఆరు రాష్ట్రాల్లో భాగస్వామ్య పక్షాలతో కలిపి (ఎన్ డి ఏ) ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు... ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు కోల అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీపతి చంద్రశేఖర్, ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్,

జిల్లా కౌన్సిల్ మెంబర్ సదల భాస్కర్, కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు సుద్దాల రవీందర్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ ఆకుల మనోహర్, మండల ప్రధాన కార్యదర్శి రెండ్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు బొమ్మ కంట రాజిరెడ్డి, ఒడ్నాల రాజు, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు తాళ్ల రాజశేఖర్, మండల అధికార ప్రతినిధి సరువు శ్రీనివాస్, దాసరి ఆంజనేయులు, రేగుల భార్గవ్, పెద్దపెల్లి కొమురయ్య, భయం మండల అధ్యక్షులు దెయ్యాల ప్రణయ్, ఉపాధ్యక్షులు అనిల్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, నరసింహారెడ్డి, కోళ్ల శ్రీనివాస్, విజయేందర్ రెడ్డి, కట్ల శ్రీను, మహేష్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల పై తల్లిదండ్రుల పర్యవేక్షణ చాలా ముఖ్యం

**జి.హెచ్.ఎఫ్ చైర్మన్ డాక్టర్ ప్రవీణ్ కుమార్**

**కనిగిరి : పెన్ పవర్:** పిల్లల భవిష్యత్తు, సురక్షితం మరియు సమగ్రమైన అభివృద్ధి కోసం తల్లిదండ్రుల పర్యవేక్షణ చాలా ముఖ్యమని గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మండ్రు ప్రవీణ్ కుమార్ అన్నారు.బుధవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని దేవాంగ నగర్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల పర్యవేక్షణ వలన పిల్లలను ప్రమాదాల నుండి కాపాడటం,వారు ఎక్కడ ఉన్నారో,ఎవరితో ఉన్నారో తెలుసుకోవడం ద్వారా వారి భద్రతను నిర్ధారించవచ్చునని తెలిపారు.పిల్లలకు సరైన మార్గదర్శకత్వం ఇవ్వడం ద్వారా వారు మంచి నిర్ణయాలు తీసుకునేలా మరియు బాధ్యతాయుతంగా ఉండేలా ప్రోత్సహించవచ్చుని తెలిపారు.పిల్లలకు సరైన నియమాలు మరియు పరిమితులు విధించడం ద్వారా వారు బాధ్యతాయుతంగా మరియు క్రమశిక్షణతో ఉండటానికి సహాయపడుతుందని అన్నారు.పిల్లలు చూసే, ఆడే మరియు ఉపయోగించే మీడియాను అంటే సెల్ ఫోన్ పర్యవేక్షించడం ద్వారా వారు మంచి మరియు తగిన కంటెంట్‌కు మాత్రమే పరిమితం అయ్యేలా చూసుకోవచ్చునని పిల్లలు ఎవరితో సమయం గడుపుతున్నారో తెలుసుకోవడం ద్వారా వారు మంచి స్నేహితులతో మాత్రమే సంబంధాలు కలిగి ఉండేలా చూసుకోవచ్చునని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లల పర్యవేక్షణ ద్వారా వారు బెట్టింగ్, మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండేలా చూసుకోవచ్చునని మీ పిల్లలతో ఓపెన్ గా మరియు నిజాయితీగా మాట్లాడండి వారు ఎదుర్కొనే సమస్యలను మరియు వారి ఆలోచనలను తెలుసుకోండం ద్వారా పిల్లలను ఆత్మహత్య ల నుండి కాపాడుకోవచ్చునని అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో బంగారు బాల్యం కమిటీ సభ్యులు,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో చంద్రబాబు ఇంటి నిర్మాణం



**విజయవాడ, ఏప్రిల్ 9: పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఇంటి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. రాజధాని అమరావతిలో తన ఇంటి నిర్మాణ పనులకు సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. తన కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం ఉదయం దాదాపు 9 గంటల ప్రాంతంలో శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం ఏడున్నర గంటలకు ఉండవల్లిలోని తన నివాసం నుంచి సతీమణి భువనేశ్వరి, కుమారుడు ఏపీ మంత్రి నారా లోకేష్, కోడలు బ్రాహ్మణి, మనవడు నారా దేవాన్సులతో కలిసి వెలగపూడి బయలుదేరారు. శుభ ముహూర్తాన వెలగపూడిలో నిర్మించనున్న ఇంటికి శంకుస్థాపన చేశారు.రాజధాని పరిధిలో ఇల్లు కట్టుకుంటానని చంద్రబాబు గతంలోనూ చెప్పారు. 2024 డిసెంబర్లో వెలగపూడి పరిధిలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో భూమిని గ్రామానికి చెందిన ఓ రైతు నుంచి కొనుగోలు చేశారు. తమ ప్రాంతంలో సీఎం చంద్రబాబు ఇల్లు నిర్మించుకుంటున్నందుకు వెలగపూడి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. వారు సీఎం కుటుంబ సభ్యులకు పట్టు వస్త్రాలు అందజేయనున్నారని సమాచారం. భూమికి సంబంధించి ప్లాట్ రిజిస్ట్రేషన్ సైతం పోతాయి. ఇంటి నిర్మాణం భూమి పూజ, శంకుస్థాపన ఉన్నందున గత వారం నుంచి అక్కడ భూమి చదును చేసే పనులు చేశారు. మొత్తం 1455 చదరపు గజాల విస్తీర్ణంలో సీఎం చంద్రబాబు వెలగపూడిలో కొత్త ఇల్లు నిర్మించుకుంటున్నారు. జీ ప్లస్ వన్ లో ఇంటి నిర్మాణం చేపట్టనున్నట్లు సమాచారం. ఎస్.ఆర్.ఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి సీఎం చంద్రబాబు ఇంటి నిర్మాణ బాధ్యతలు అప్పగించారు. ఏడాదిలోపు ఇంటి నిర్మాణం పూర్తి చేయాలని టీడీపీ అధినేత భావిస్తున్నారు. ఈ మేరకు కన్‌స్ట్రక్షన్ కంపెనీకి ఇంటి నిర్మాణంపై పలు సూచనలు చేశారు. కంటి ఆవరణలో పచ్చదనానికి ప్రాధాన్యతనిస్తూ మొక్కలు ఎక్కువగా పెంచాలని చంద్రబాబు నిర్ణయించారు నిబద్ధతకు గుర్తు

రాష్ట్ర రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు నూతన ఇంటి నిర్మాణానికి నేడు భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రబాబుతో పాటు నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్ పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంపై లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. “ఇవాళ నాకు, నా కుటుంబానికి ఎంతో భావోద్వేగభరితమైన రోజుగా నిలిచిపోతుంది. కోట్లాది మంది ప్రజల కలల ప్రతిరూపం రాజధాని అమరావతిలో మా కొత్త ఇంటి నిర్మాణానికి మా నాన్న చంద్రబాబు గారు భూమి పూజ చేయడాన్ని ఎంతో గర్వంగా, కృతజ్ఞతా భావంతో వీక్షించాను. మన రాష్ట్ర భవిష్యత్తు కోసం మా నాన్న ఊహించిన ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతిని నిర్మించాలన్న కలకు ఇది పునరుజ్జీవనం. ఈ పవిత్రమైన కార్యక్రమంలో నా తల్లి భువనేశ్వరి, నా శక్తికి మూలస్తంభం నారా బ్రాహ్మణి, నా ముద్దుల కుమారుడు దేవాన్ష్ తో కలిసి పాల్గొనడం ఒక దీవెన వంటిది. ఇది మా ఇల్లు మాత్రమే కాదు... మా నిబద్ధతకు ప్రతీక. అమరావతిని మర్చిపోలేదు... దీన్ని మరింత బలంగా, మరింత పట్టుదలతో, ఎన్నడూ లేనంత మరింత అందంగా పునర్ నిర్మిస్తున్నాం. మన రాజధాని మళ్లీ పునరుజ్జీవం పొందుతోంది... అలాగే మన ఆంధ్రప్రదేశ్ స్ఫూర్తి కూడా దూసుకుపోతోంది” అంటూ లోకేశ్ పేర్కొన్నారు.

# పేదల కడుపు నింపేందుకే.. సన్న బియ్యం పంపిణీ

**హైదరాబాద్ పెన్ పవర్:** దశాబ్దాలుగా గిరిజ నులు పడుతున్న ఇక్కట్లు తొలిగాయి . నూతన రేషన్ షాపు ఏర్పాటుతో దూర భారం తగ్గడంపై తో గిరిజన గూడాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి . తాండూరు మండలంలోని నర్సాపూర్ గ్రామపంచాయతీ కేంద్రంలో అధికారులు బుధవారం నూతన రేషన్ షాప్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ ముఖ్యఅతిధిగా హాజరై రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల నుంచి అమల్లోకి తెచ్చిన సన్న బియ్యం గిరిజనులకు పంపిణీ చేశారు .అనంతరం స్థానిక గిరిజనలు తో కలిసి అధికారులు నాయకులు సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో హరికృష్ణ తాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ లు మాట్లాడుతూ నూతన రేషన్ షాపు ఏర్పాటు పై మాజీ ఎంపీటీసీ సూరం రవీందర్ రెడ్డి కృషి ఎంతో ఉందన్నారు . ఆయన ప్రత్యేక చొరవ తో ఎమ్మెల్యే గడ్డం వివేక్ సహకారంతో నూతన రేషన్ షాప్ ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు ఇకపై నర్సాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని పల్లెలకు ప్రతినెల ఇక్కడే రేషన్ సరుకులు అందజేయడం జరుగుతుందన్నారు ప్రభుత్వం అందజేస్తున్న సన్నబియ్యాన్ని ఎవరు అమ్ముకోవద్దని అలా చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన పోషణ పక్వడా కార్యక్రమంలో భాగంగా ఆర్డిఓ హరికృష్ణ తాసిల్దార్ ఇమ్రాన్ ఖాన్ సిఐ కుమారస్వామిలు చిన్నారి కి అక్షరాభ్యాసం చేయించారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్,మాదారం ఎస్సై సౌజన్య ఆర్ ఐ ఎజాజుద్దీన్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి కాంగ్రెస్ పార్టీ జిల్లా



ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి ఐఎన్టియూసి ఏరియా ఉపాధ్యక్షులు పేరం శ్రీనివాస్ సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు సూరం దామోదర్ రెడ్డి మాజీ సర్పంచ్ కాపర్తి సుభాష్ యువజన నాయకులు పుట్ట శ్రీనివాస్ బాణేష్ అం జి స్థానిక నాయకులు పరుపతిరావు గంగు కన్నయ్య , అంగన్వాడీ టీచర్లు జమునా కరుణ సీతాబాయ్ తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక గురుకుల పాఠశాలను పరిశీలించిన కలెక్టర్ మను చౌదరి



**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ గురుకులంలో 391 మంది విద్యార్థులు ఉంటున్నారని డార్మెంటరీ గదులు మరుగుదొడ్లు రిపేర్లు, కిటికీలు తలుపులు రిపేర్లు మరియు డైనింగ్ హాల్ కావాలని ప్రిన్సిపల్ భూపాల్ రెడ్డి కలెక్టర్ కు తెలిపారు.

వంట గదిలో వండిన అన్నం కూరలను పరిశీలించి రుచి చూసి కూరల్లో ఉప్పు సరి సమానంగా వేయాలని, తాజా కూరగాయలు వాడాలని, వంటగది పరిసర ప్రాంతాలు ఎల్లప్పుడూ పరిశు భ్రంగా ఉంచేలా చూసుకోవాలని, కొత్త డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని వంట సిబ్బందికి తెలిపారు. స్టోర్ గదిని పరిశీలించి పసుపు, కారం, నూనె ఇతరత్రా వస్తువులు నాణ్యత పరమైన మాత్రమే వాడాలని కాలం చెల్లిన సరుకులు వాడకూడదని ఎల్లప్పుడూ స్టాక్ రిజిస్టర్ మెయింటైన్ చేయాలని తెలిపారు. మరుగుదొడ్లను పరిశీలించి ఎల్లప్పుడూ రన్నింగ్ వాటర్ వచ్చే విధంగా మరియు బ్లీచింగ్ చేయాలని తెలిపారు.

8వ తరగదిలలోకి వెళ్లి పిల్లలతో అప్యాయంగా పలకరించారు. అన్ని సదుపాయాలు బాగున్నాయా అని విద్యార్థులను అడగ్గా బాగానే ఉన్నాయని తెలిపారూ. స్టడీ అవర్స్ లో గణిత సమస్యలను ఎక్కువగా ప్రాక్టీస్ చెయ్యాలని సూచించారు.

మీకు కావాల్సిన ప్రస్తుతం దర్మటరి 2 గదులు, మరుగుదొడ్ల డోర్స్, తరగతి గదులకు కిటికీలు తలుపులు, మైదానంలో కూర్చొని తినే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ డబ్ల్యూ ఐ డి సి ఏఈ వచ్చి మీకు కావాల్సిన అన్ని పనుల్లో వారికి తెలిపి ఎస్టిమేట్ సిద్ధం చేస్తాడని ప్రాధాన్యత ప్రకారం అన్ని సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. పనులు పూర్తి అయ్యకా మళ్లీ వస్తానని తరగతిలో చదువులో వెనకబడిన విద్యార్థుల దృష్టి సారించాలన్నారు. పాఠశాల మంచి స్వేచ్ఛ వాతవరణం బాగుందని పట్టుదలతో చదివి జీవితం బంగారు బాటలు వేసుకోవాలి విద్యార్థులకు తెలిపారు.

కలెక్టర్ వెంట ఎంఈఓ ప్రభుదాస్, తహసీల్దార్ సంజీవ్, ఎంపీడీవో భాస్కర శర్మ, గురుకుల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆన్లైన్ ఆఫ్లైన్ బెట్టింగులకు పాల్పడిన

## ప్రోత్సహించిన కఠిన చర్యలు తప్పవు

## పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

**సిద్దిపేట: పెన్ పవర్:** ఎవరైన క్రికెట్, మరే ఇతర బెట్టింగ్‌లకు పాల్పడిన ప్రోత్సహించిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ హెచ్చరించారు. ఇటీవల కాలంగా రాష్ట్రంలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో యువత అధికంగా క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల మోజులో పడిలో వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే కాకుండా అప్పుల పాల్కె ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి సాధించడంతో ప్రతి ఒక్కరికి ఇంటర్ అందుబాటులోకి రావడంతో పాటు, సోషల్ మీడియా సైతం యువతకు మరింత చేరువ అయింది. తద్వారా మోసగాళ్ళ మోసపూరితమైన ప్రకటనలు, సందేశాలకు యువత ఆకర్షితుల్కె సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా ఆన్‌ల్కెన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ పాటు, ఇతరత్రా బెట్టింగ్‌ల వైపు యువత తొంగిచూడమే



కాకుండా ఇంటి సభ్యులకు తెలియకుండా వీటిల్లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా పూర్తిగా నష్టపోవడంతో పాటు కొన్ని సందర్భాల్లో యువత బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఈ బెట్టింగ్ భూతాన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత మనందరి పై వుందని. ముఖ్యంగా ప్రస్తుతం దేశంలో ఐపిల్ సిజన్ ప్రారంభం అయింది. ఇది దృష్టిలో వుంచుకోని తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై నిఘా పెట్టాలని, ముఖ్యంగా వారు క్రికెట్ మ్యాచ్‌లు ప్రసారం అయ్యే సమయాల్లో వారి ప్రవర్తతో పాటు, వారు సెల్‌ఫోన్లలో మాట్లాడే సంభాషణపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని, పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని సూచించారు సూచించారు.

పోలీస్ కమిషనరేట్ పరిధిలో బెట్టింగ్‌లను కట్టడి చేసేందుకు గాను పెద్దఎత్తున చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందుకోసం ప్రస్తుతం పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించు కోవడంతో పాటు, టాస్క్‌ఫోర్స్‌తో పాటు ఇతర ప్రత్యేక బృందాలను వినియోగించుకొవడం జరుగుతోందని తెలిపారు.

జిల్లాలో ఎవరైన బెట్టింగ్‌లను పాల్పడిన, పోత్సహించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎవరైన బెట్టింగ్‌లకు పాల్పడినట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా డయల్ 100కు సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సూచించారుసమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# నేను లేనప్పుడు ఇల్లు ధ్వంసం చేసారు

**రంగారెడ్డి: పెన్ పవర్:**ఏప్రిల్ 1న పాప పుట్టినరోజు కోసం జైపూర్ వెళ్ళాను.. అదేరోజు నా ఇంట్లో విధ్వంసం చేశారు. ఈ గొడవలను కావాలనే ఫ్యామిలీ గొడవగా మార్చి పిచ్చొల్లను చేస్తున్నారని నటుడు మంచి మనోజ్ అన్నారు. మాది ఆస్తి గొడవ కాదు. స్టూడెంట్ విషయాల్లో స్టార్ట్ అయిన గొడవ ఇది. తన ఇంట్లో జరిగిన బీభత్సంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తే మీరు ఇక్కడ ఉండడం లేదు కదా నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారు.. ఇప్పటివరకు మూడు ఎఫ్ఐఆర్లు అయినా ఒక్క ఛార్జ్ షిట్ ఫైల్ చేయలేదు పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్. అన్ని ఆధారాలు ఉన్నా కూడా చార్జ్ షీట్ ఫైల్ చేయలేదని అన్నారు.

నేను ఊర్లో ఉన్నప్పుడు నన్ను ఏమీ చేయడం చేతగాక ఊరు దాటిన వెంటనే విష్ణు ప్లానింగ్ తో ఇల్లు ధ్వంసం చేశాడు. రాచకొండ కమిషనర్ బైండోవర్ ను కూడా మంచు విష్ణు క్రాస్ చేశారు. మనోజ్ తప్పు అని చెప్పడానికి విష్ణు దగ్గర ఒక్క ఆధారం చూపండి. నా ఇల్లు ధ్వంసం చేశారు, నా కార్లు రోడ్డు మీదకు తీసుకుని వచ్చి వదిలారు. ఫిర్యాదు చేస్తే పోలీసులు కేసు నమోదు చేయడం లేదు. కన్నప్ప పోటీగా భైరవ సినిమా రిలీజ్ చేస్తున్న అని నాపై కోపం. కూర్చుని మాట్లాడతాం అని అడుగుతున్న.. విష్ణు ముందుకు రావడం లేదు. హైకోర్టు నుండి జల్పల్లి నివాసంలో ఉండటానికి నాకు ఆదేశాలు ఉన్నాయి. కోర్టును తప్పుదోవ పట్టించి కింది కోర్టులో తప్పుడు ఉత్తర్వులు తీసుకుని వచ్చారు. తిరిగి నేను కోర్టును ఆశ్రయించడంతో కిందికోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేసింది . జలపల్లి ఇంట్లోకి వెళ్లడానికి నాకు అన్ని అనుమతులు ఉన్న పోలీసులు నన్ను వెళ్ళనివ్వడం లేదు. నా కుటుంబం నుండి ఒక రూపాయి తీసుకోలేదు. విష్ణు కెరియర్ కోసం అమ్మాయి గెటప్ వేసాను. నా ఇంట్లో పెట్స్ ఉన్నాయి కాళ్ళు పట్టుకుంటా అన్న కూడా పోలీసుల కనికరించలేదు. సీఎం డిప్యూటీ సీఎంలను అడుగుతున్నా నాకు న్యాయం చేయమని . పహాడీ షరీఫ్ పోలీసులు నన్ను ఇంట్లోకి ఎందుకు అనుమతించడం లేదో రాతపూర్వకంగా ఇస్తే కోర్టుకు చెప్పుకుంటా. నా జుట్టు విష్ణు చేతికి వెళ్ళాలి అన్నది అతని లక్ష్యం. క్యాంపస్ లో జరుగుతున్న అక్రమాలు విష్ణు దొంగతనాల గురించి ప్రశ్నించినందుకు నాపై కోపం. నేను కర్మ సిద్ధాంతం నమ్ముతాను.. నన్ను ఇబ్బంది పెట్టిన వాళ్ళు కర్మ అనుభవిస్తారని అన్నారు.

# సాగర్ భద్రతలో కేంద్రం దొబూచులాట

**నల్లగొండ పెన్ పవర్:** నాగార్జునసాగర్ డ్యాం తెలంగాణ వైపు భద్రత విధుల నుండి కేంద్ర బలగాలు తప్పుకున్నాయి. డ్యాం అధికారులకు తాము రిలీవ్ అవుతున్నట్లు సమాచారం ఇచ్చిన కేంద్రం బలగాలు బుధవారం ములుగు బెటాలియన్ కు బయలుదేరాయి.

నాగార్జున సాగర్ డ్యాంను వైజాగ్ బెటాలియన్ కు చెందిన కేంద్ర బలగాలు తమ అధీనంలోకి తీసుకున్నారు. కె ఆర్ ఎం బి ఆదేశాల మేరకు బలగాల ఉపసంహరణ జరిగిందని సమాచారం. తాజా పరిణామాలపై కె ఆర్ ఎం బి అధికారులకు, ఇరిగేషన్ శాఖ అధికారులకు ప్రాజెక్టు అధికారులు సమాచారం అందించారు. ములుగు బెటాలియన్ కు చెందిన కేంద్ర బలగాల ఉపసంహరణ పై నాగార్జునసాగర్ డ్యాం అధికారుల అభ్యంతరం తెలిపారు.

# రేపటి నుంచి 3 రోజులపాటు శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు

**తిరుమల: పెన్ పవర్:** ఈ సందర్భంగా ప్రతి రోజు మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనంఎల్లుండి ఉదయం స్వర్ణరథంపై దర్శనమివ్వనున్న శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ మలయప్పస్వామిఈనెల12వ తేదీ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారితో పాటుగా శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, శ్రీ రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులకు వసంతోత్సవ వేడుకల్లో తిరుమంజనంఈ సందర్భంగా శ్రీవారి ఆలయంలో రేపు తిరుప్పావడ సేవ, 12వ తేదీ వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

# ముజ్రా పార్టీ భగ్నం

**మొయినాబాద్: పెన్ పవర్:** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో తెల్లవారుజామున రాజేంద్ర నగర్. ఎస్వోటి పోలీసులు దాడి చేసి ముజ్రా పార్టీని భగ్నం చేసారు. ఏతబర్ పల్లి గ్రామ రెవెన్యూలో హాలిడే ఫార్మ్ హౌస్ లో బుధవారం తెల్లవారుజామున సుమారు 3.30 లకు ఎస్వోటీ పోలీసులు దాడి చేపి ఏడుగురు యువతులు, 14 మంది పురుషులను అదుపులోకి తీసుకొని స్థానిక మొయినబాద్ పోలీసులకు అప్పగించారు.

పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీ లో మద్యం, 70 గ్రాముల గంజాయి స్వాధీనం సుకున్నారు. పార్టీ లో యువతులు పాల్గొనడంతో ముజ్రా పార్టీ అని అనుమానిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ మరియు ఇతర రాష్ట్రానికి చెందిన యువతులను తీసుకొచ్చినట్లు గుర్తించారు. ..

# చింతమనేనికి ఘనస్వాగతం

**దెందులూరు: పెన్ పవర్:** దెందులూరు మండలం పోతునూరు పంచాయతీ ఉండ్రాజవరం గ్రామంలో బుధవారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పర్యటించి గ్రామంలోని పలు చోట్ల సిసి రోడ్లు నిర్మాణం సహా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఉండ్రాజవరం గ్రామానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు) ఆధ్వర్యంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు..భారీ గజమాలలతో, పూల జల్లులతో, మహిళల మంగళ హారతులతో తమ అభిమాన నాయకుడు చింతమనేని ప్రభాకర్ కి కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఆత్మీయ స్వాగతం పలికారు...

# జల్పల్లిలో మోహన్ బాబు ఇంటి దగ్గర పోలీస్ బందోబస్తు

**రంగారెడ్డి: పెన్ పవర్:** బుధవారం నాడు నటుడు మోహన్ బాబు ఇంటికి అయన కుమారుడు మంచు మనోజ్ వెళ్లారు. పోలీసులు మోహన్బాబు ఇంటికి ఎవరినీ అనుమతించడంలేదు. అందరిని రెండు కిలోమీటర్ల దూరం ఆపేస్తున్నారు. పహాడీషరీఫ్ పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేపారు. తన కారు, విలువైన వస్తువులను దొంగలించారంటూ మంగళవారం నాడు మనోజ్ నార్సింగి పీఎస్లో ఫిర్యాదు చేసారు. తండ్రి మోహన్బాబుతో మాట్లాడేందుకు మనోజ్ ప్రయత్నం చేసారు. గేటు తీయకపోవడంతో ఇంటి ముందు బైఠాయించారు.

# తుక్కు దుకాణాలో కార్మికుడి మృతి కుటుంబాన్ని ఆదుకోవాలి

**పరవాడ: పెన్ పవర్:** పరవాడ మండలం పరవాడ ఎమ్మార్వో ఆఫీస్ జంక్షన్లో తుక్కు దుకాణంలో ఫార్మా పరిశ్రమలకు చెందిన వ్యర్థ రసాయనిక డ్రమ్ములను క్లీన్ చేస్తున్న సందర్భంలో తీవ్ర అస్వస్థతకు గురై బుచ్చయ్యపేట మండలం నీలకంఠాపురం గ్రామానికి చెందిన పడాల హరనాథ్ (24) బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. దీనిపై సమగ్ర విచారణ చేసి ఫార్మా డ్రమ్ములను తుక్కు దుకాణానికి సరఫరా చేస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు సంఘటనా స్థలాన్ని బుధవారం గని శెట్టి పరిశీలించారు. యాజమాన్యాలు నిబంధనలు ఉల్లంఘించి సరఫరా చేయడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యంపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని మృతుడి కుటుంబానికి ఏ ఫార్మా యాజమాన్యం అయితే తుక్కు దుకాణానికి డ్రమ్ములు సరఫరా చేసిందో ఆ యాజమాన్యం చెల్లించాలని గని శెట్టి డిమాండ్ చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు ఇలాంటి వ్యవహారాలపై కఠినంగా వ్యవహరించాలని గని శెట్టి డిమాండ్ చేశారు

# మోదీ ఏదో ఒకరోజు దేశాన్ని అమ్మేస్తాడు

## కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

**న్యూ డిల్లీ ఏప్రిల్ 9 పెన్ పవర్:**

ప్రధాని నరేంద్ర మోదీ ఏదో ఒకరోజు దేశాన్ని అమ్మేస్తాడని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. భారత ఆర్థిక ఆర్థికవ్యవస్థ లో ఇప్పుడు గుత్తాధిపత్యం రాజ్యమేలుతోందని, ప్రభుత్వ ఆస్తులన్నింటిని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెడుతున్నారని ఆయన ఆరోపించారు.గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ నగరంలో జరిగిన ఏఐసీసీ సమావేశంలో ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. 'దేశ ఆర్థిక వ్యవస్థలో గుత్తాధిపత్యం రాజ్యమేలుతోంది. ప్రభుత్వ ఆస్తులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయి. ఈ ప్రభుత్వానికి యువతకు ఉద్యోగాలు ఇచ్చే ఉద్దేశం లేదు. కానీ ప్రభుత్వ ఆస్తులను మాత్రం ఒక్కొక్కటిగా మిత్రులకు కట్టబెడుతున్నారు. ఇలాగే కొనసాగితే ఏదో ఒకరోజు ప్రధాని మోదీ, ఆయన ప్రభుత్వం ఈ దేశాన్ని అమ్మేస్తారు. నెహ్రూ నిర్మించిన ప్రభుత్వరంగ ఫ్యాక్టరీలు అన్నింటిని మోదీ అమ్ముతున్నారు' అని ఖర్గే విమర్శించారు.'దేశం కోసం నువ్వేం చేశావు, మేమేం చేశాం..? భవిష్యత్ తరాలకు నువ్వు ఏం ఇవ్వదల్చుకున్నావు..?' అని అడిగితే మోదీ నోరు మెదపరని, కానీ కాంగ్రెస్ పార్టీని నిందించడానికి మాత్రం ముందుంటారని ఖర్గే మండిపడ్డారు. దేశంలో అన్నింటా ప్రభుత్వ ఆధిపత్యమే కొనసాగుతున్నదని, కేంద్ర ఎన్నికల సంఘం కూడా ప్రభుత్వ నియంత్రణలోనే ఉన్నదని, అందుకే ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

# మహిళా సంఘాలకు రైస్ మిల్లులు

**హైదరాబాద్, ఏప్రిల్ 9, పెన్ పవర్:** మహిళలు తమ కాళ్లపై నిలబడేలా ఎదిగేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇదివరకే రాష్ట్రంలో ఆర్టీసీ బస్సుల నిర్వహణ, సౌర విద్యుదుత్పత్తి రంగాల్లో మహిళలను ప్రభుత్వం భాగస్వాములు చేసింది. తాజాగా రైస్‌మిల్లుల పరిశ్రమలో వారికి అవకాశాలు కల్పించాలని భావించి అందుకు కార్యాచరణను ప్రారంభించింది. మహిళా సంఘాలకు తోడ్పాటు అందించేందుకు ప్రతి మండలంలో ఒక రైస్‌మిల్లు నిర్మించేందుకు సర్కార్ ప్లాన్ చేస్తోంది. ఇటీవల మహిళా దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ప్రతి మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రైస్‌మిల్లులు ఏర్పాటు, గోదాములు నిర్మించి ఇస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మేరకు గ్రామీణాభివృద్ధి శాఖ, పౌరసరఫరాల శాఖ అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. తెలంగాణలో హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో మహిళా సమాఖ్యలు ఉన్నాయి. మొత్తం 553 మండల మహిళా సమాఖ్యలు ఉండగా.. గ్రామస్థాయిలో 18000 గ్రామైక్య సంఘాలు ఉన్నాయి. మహిళా సమాఖ్యలున్న మండలాలకు ఒక్కో రైస్‌మిల్లు చొప్పున మంజూరు చేస్తే మొత్తం 553 రైస్ మిల్లులను నిర్మించి వారికి అందించాల్సి ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో 4.37 లక్షల స్వయం సహాయక సంఘాలు ఉండగా.. వాటిలో సభ్యులుగా 47.40 లక్షల మంది మహిళలు ఉన్నారు. అన్ని నాణ్యతా ప్రమాణాలతో నిర్మించాలంటే ఒక్కో ఒక్కోరైసమిల్లుకు దాదాపు రూ. 3.50 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేశారు. ఇందుకు మెషినరీ మన దగ్గరే లభిస్తుంది. గంటకు 4 మెట్రిక్ టన్నుల సామర్థ్యమున్న మెషీన్లు కొనుగోలు, వాటిని మిల్లులలో బిగించి అంతా సిద్ధం చేయడానికి రూ. 1.10 కోట్ల వరకు అవుతుంది. వీటికి అదనంగా మట్టిపెళ్లలు, బెరుకులను వేర్వేరు చేసి తొలగించే యంత్రాలను కల్పించడానికి మరో రూ.75 లక్షలు వెచ్చించాలి. భవన నిర్మాణం, మెషీన్లు, విద్యుత్, నీటి సరఫరా, ఇతర అన్ని సదుపాయాలతో కలుపుకుంటే ఒక్కో రైస్ మిల్లుకు రూ.3.50 కోట్ల వరకు అవుతుందని అంచనా వేశారు. ప్రతి మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రైస్ మిల్లులు, గోదాములు నిర్మించి ఇస్తామని మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రాష్ట్రంలో 553 మండల మహిళా సమాఖ్యలు ఉన్నాయి.స్థలాన్ని ఉచితంగా ఇవ్వడంతో పాటు నిధులను బ్యాంకు రుణాల ద్వారా సమకూర్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణంగా రైస్ మిల్లులు నిర్వహించే వ్యాపారవేత్తలు నాబార్డ్ నుంచి రుణాలు తీసుకుంటారు. ఇందుకోసం ఆస్తులు తనఖా పెట్టాల్సి ఉంటుంది. అయితే, మహిళా సంఘాలకు ఆ అవసరం ఉండదని, ప్రభుత్వమే మహిళలకు, బ్యాంకులకు మధ్యవర్తిగా వ్యవహరించడంతో పాటు గ్యారెంటీ కూడా ఇస్తుందట.

రైస్ మిల్లుల విషయంలో.. ప్రభుత్వ భూమి అందుబాటులో ఉన్న ప్రాంతాలు, ఆయా పథకాల్లో చురుగ్గా పాల్గొంటున్న మహిళా సంఘాలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోందట.

# సన్న బియ్యం సరఫరాకు అడ్డంకులు



**నిజామాబాద్, ఏప్రిల్ 9, పెన్ పవర్:** తెలంగాణలో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ ఉగాది నుంచి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమైంది. అయితే వారం రోజులైనా రాష్ట్రంలోని చాలా గ్రామాలు, పట్టణాల్లో ఇప్పటికీ పంపిణీ మొదలు పెట్టలేదు. చాలా రేషన్ షాపులు మూసివేయడం, స్టాక్ కొరత, సర్వర్ సమస్యలతో లబ్ధిదారులు నిరాశ చెందుతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమైంది. అయితే, పలు జిల్లాల్లో షాపులకు తగినంత స్టాక్(%హ్‌శీఎఓ%) చేరకపోవడంతో లబ్ధిదారులు ఖాళీ చేతులతో వెనుదిరిగారు. కొన్ని చోట్ల షాపులు తెరిచినా, సర్వర్ సమస్యల కారణంగా బియ్యం పంపిణీ ఆగిపోయింది. ఉదయం నుంచి క్యూలైన్లలో నిలబడిన పేదలు సాయంత్రం వరకు బియ్యం లేకుండా తిరిగి వెళ్లాల్సి వచ్చింది. ఈ పరిస్థితి ప్రజలలో ఆగ్రహాన్ని రేకెత్తించింది.కొన్ని రేషన్ షాపుల్లో సన్న బియ్యం సంచుల్లో నూకలు ఎక్కువగా ఉండటం, బియ్యం నాణ్యత సరిగా లేకపోవడంపై లబ్ధిదారులు ఫిర్యాదు చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో సన్న బియ్యం అని చెప్పి దొడ్డు బియ్యం ఇవ్వడం జరిగిందని ఆరోపణలు వచ్చాయి. రేషన్ డీలర్లు స్టాక్ రాకపోవడం, అధికారుల నుంచి సరైన సమాచారం లేకపోవడంతో తాము కూడా ఇబ్బంది పడుతున్నామని చెబుతున్నారు.ప్రభుత్వం ఈ సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపడుతోంది. కలెక్టర్లు, పౌర సరఫరాల అధికారులు స్టాక్ సరఫరా, నాణ్యతను పర్యవేక్షిస్తున్నారు. కొత్త రేషన్ కార్డుల జారీ, నిత్యావసర సరుకుల కిట్ పంపిణీ వంటి పథకాలతో లబ్ధిదారులకు మరింత సౌలభ్యం కల్పించాలని ప్రభుత్వం యోచిస్తోంది. అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితులు పేదలకు నిరాశ కలిగిస్తున్నాయి.సన్న బియ్యం పంపిణీ పథకం తెలంగాణలో పేదలకు ఊరట కలిగించాల్సిన పథకం అయినా అమలులో లోపాలు లబ్ధిదారులను కలవరపెడుతున్నాయి. స్టాక్ కొరత, సర్వర్ సమస్యలు, నాణ్యత లోపాలను అధిగమించి, పారదర్శక పంపిణీని నిర్ధారించడం ద్వారా ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని చూరగొనాల్సిన అవసరం ఉంది.

# పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించండి

## షాద్ నగర్ లో రోడ్డెక్కిన అధికార కాంగ్రెస్ పార్టీ

## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

## చౌరస్తాపై ఆందోళన చేపట్టిన షాద్ నగర్ కాంగ్రెస్ శ్రేణులు

**పెన్ పవర్:**దేశవ్యాప్తంగా పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు

షాద్ నగర్ లో రోడ్డెక్కారు. షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన పెంచిన డీజిల్ పెట్రోల్ గ్యాస్ ధరలను తగ్గించాలని షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ ముఖ్య కూడలిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.

ఈ సందర్భంగా షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు నాగమణి, కాంగ్రెస్ గిరిజన నేత రఘు నాయక్, చెన్నయ్యలు మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్య తరగతి వర్గాలపై సిలిండర్ ధరను రూ.50 పెంచి భారం మోపడం సరైంది కాదన్నారు. పెంచిన గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, నేతలు రఘు నాయక్, అగ్గనూర్ బస్వ%శీ%, ఇబ్రహీం, గూడ వీరేశం, అమేర్, విజయ్ కుమార్ రెడ్డి, వీరేశం, జ్బుమద్ ఖాన్, అందే మోహన్ ముదిరాజ్, మదన్ మోహన్ రెడ్డి, అన్వర్, సందీప్ గౌడ్, నాగమణి, కృషావేణి, వర్ష గౌడ్, ముబారక్ అలీ ఖాన్,ఖదీర్, శ్రీధర్, రవితేజ, అర్జున్ లక్ష్మన్, అనిల్ సత్తయ్య, చంద్రశేఖర్ అప్ప, ప్రదీప్, మధు, నీళ్ల రవీందర్ గౌడ్, సత్తయ్య, సాయి, జగదీశ్, కరుణాకర్, నక్క బలరాజ్, దిలీప్,వాసు,వంశీ గౌడ్,,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్

**హైదరాబాద్, ఏప్రిల్ 9, పెన్ పవర్:**
తెలంగాణలో రిజిస్ట్రేషన్‌లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం సరికొత్త విధానం తీసుకొస్తోంది. ఇప్పటికే ఈ మధ్య ఆంధ్రప్రదేశ్‌లో అమలు అయిన ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ విధానాన్ని తెలంగాణలో కూడా అమలు చేయనున్నారు. 10వ తేదీ నుంచి 22 రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో కొత్త విధానం తీసుకొస్తారు. తెలంగాణవ్యాప్తంగా ప్రజలకు సత్వర సేవలు అందించేందు లేటెస్ట్ టెక్నాలజీ విరివిగా వాడుకోవడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్‌లను అప్‌గ్రేడ్ చేస్తోంది. ఇప్పటికే ఆ వ్యవస్థపై అనేక ఆరోపణలు ఉన్నందున వాటిని తొలగించి ప్రజలకు పారదర్శక సేవలు అందేందుకు ఆ విధానం తీసుకొస్తోంది. ఈ మేరకు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ మేరకు ఈ కీలక ప్రకటన చేశారు. ఇప్పటి వరకు సబ్-రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో చాలా సమయం వృథా అవుతూ వస్తోంది. ముందుగా దీన్ని తగ్గించేందుకు ప్రభుత్వనం స్లాట్ బుకింగ్ విధానం అమల్లోకి తీసుకువస్తోంది. దీని వల్ల గంటల తరబడి నిరీక్షించే పనిలేకుండా కేవలం 10 నుంచి 15 నిమిషాల్లోనే ప్రక్రియ పూర్తి అవుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్న ఉన్నాయి. ముందుగా కేవలం 22 ఆఫీసుల్లో మాత్రమే ఈ విధానం ప్రవేశపెట్టనున్నారు. ఈ నెల 10వ తేదీ నుంచి అమలులోకి రానున్నట్టు ప్రకటించారు.

స్లాట్‌బుకింగ్ అమల్లోకి వచ్చే సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్‌లు
హైదరాబాద్‌లోని ఆజంపుర, చిక్కడపల్లి
సంగారెడ్డి జిల్లా సదాశివపేట
మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్
రంగారెడ్డి జిల్లా శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట్
పెద్దపల్లి జిల్లా రామగుండం
ఖమ్మం జిల్లా కూసుమంచి, ఖమ్మం ,
మేడ్చల్ మహబూబ్ నగర్(, జగిత్యాల, నిర్మల్, వరంగల్ ఫోర్ట్, వరంగల్ రూరల్, కొత్తగూడెం, ఆర్మూర్, భువనగిరి, చౌటుప్పల్, నాగర్ కర్నూల్ మొత్తం 22 చోట్ల ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు.

సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఒకేరోజు ఒకే సమయంలో ఎక్కువ దస్తావేజులు రిజిస్ట్రేషన్ కోసం వస్తుంటాయి. దీని వల్లే ఎక్కువ సమయం వృథా అవుతుంది. దీన్ని నివారించేందుకు స్లాట్ బుకింగ్ ప్రక్రియ అమల్లోకి తీసుకొస్తున్నట్టు వెల్లడించారు. దీని వల్ల ఏ సమయంలో స్లాట్ తీసుకుంటే ఆ టైంకు వచ్చే వెసులుబాటు ఉంటుందని అంటున్నారు. రోజు వారి పని వేళలను 48 స్లాట్లుగా విభజించి ఈ విధానం అమల్లోకి తెస్తున్నారు. ప్రజలు నేరుగా



"%registration.telangana.gov.in%µµ వెబ్-సైట్ ద్వారా తమకు అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని ఆ రోజు నిర్ధేశించిన సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని వెంటనే వెళ్లిపోవచ్చన్నారు మంత్రి పొంగులేటి. స్లాట్ బుక్ చేసుకోనివారి కోసం ఏదైనా అత్యవసర సందర్భాల్లో ప్రతిరోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు, ఐదు వాక్ ఇన్ రిజిస్ట్రేషన్లను అనుమతిస్తార్న. నేరుగా కార్యాలయానికి వచ్చిన వారికి ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ పద్దతిలో దస్తావేజులు స్వీకరిస్తారని తెలిపారు. పని ఒత్తిడి ఎక్కువగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని సులభతరం చేయడానికి, 48 స్లాట్స్ కన్నా ఎక్కువ స్లాట్స్ అవసరం ఉన్న కార్యాలయాల్లో ఇప్పుడున్న సబ్ రిజిస్ట్రార్లకు తోడుగా అదనపు సబ్ రిజిస్ట్రార్లను నియమిస్తామన్నారు మంత్రి. ప్రయోగాత్మకంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు, సిబ్బందిని నియమించామన్నారు. దీనివలన కుత్బుల్లాపూర్ కార్యాలయంలో 144 స్లాట్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు.స్లాట్ బుకింగ్ విధానాన్ని దృష్టిలో పెట్టుకొని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రీ ఆర్గనైజేషన్ చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఇందులో భాగంగా అధిక రద్దీ, తక్కువ రద్దీ ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని అనుసంధానం చేసి పనిభారాన్ని ఈక్వల్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ విధానాన్ని ముందుగా రంగారెడ్డి జిల్లాలోని చంపాపేట %-% సరూర్ నగర్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల అధికార పరిధిని విలీనం చేసినట్టు తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకునే ప్రజలు ఇతరులపై ఆధారపడకుండా సొంతంగా దస్తావేజులను తయారు చేసుకోవడానికి వెబ్ సైట్‌లో ఒక మాడ్యూల్‌ని ప్రవేశపెట్టామని మొదటగా సేల్ డీడ్ దస్తావేజుల కోసమే ఈ సౌకర్యం ఉంటుందని ఇది కూడా ఐచ్ఛికమేనని తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో దస్తావేజుపైన అమ్మినవాళ్ళు, కొన్నవాళ్లు, సాక్షులు మరియు సబ్ రిజిస్ట్రార్ వ్యక్తిగతంగా/భౌతికంగా సంతకాలు చేయడానికి చాలా సమయం పట్టడం వలన దస్తావేజు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చాలా ఆలస్యమవుతుంది. దీని వలన ప్రజల సమయం వృథా అవడం ద్వారా ఇబ్బందులు పడుతున్నారు. దీనిని నివారించడానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్ ఇ-సంతకం ప్రవేశపెడుతున్నామని ఈనెల చివరిలోగా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట డబుల్ రిజిస్ట్రేషన్ జరిగిందనే ఫిర్యాదులు ప్రజల నుంచి ఎక్కువగా వస్తున్నాయని, దీన్ని నివారించడానికి చట్టాన్ని సవరించబోతున్నామని తెలిపారు. డబుల్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి వివిధ రాష్ట్రాలు ఇప్పటికే చట్టాలను సవరించుకున్నాయని, అదే విధంగా తెలంగాణలో కూడా చట్టసవరణ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని రిజిస్ట్రేషన్ చట్టంలో కొత్తగా సెక్షన్స్ 22కి సవరణ చేస్తూ సెక్షన్ 22-బి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.

# హరిత హారం వెనుక హరిత విధ్వంసం

**హైదరాబాద్, ఏప్రిల్ 9, పెన్ పవర్:**హెచ్సీయూ భూముల్లో అడవుల విధ్వంసం జరుగుతోందని, వన్య ప్రాణులను నిలువునా చంపేస్తున్నారు అంటూ బీఆర్ఎస్ నేతలు కన్నీళ్లు కారుస్తున్నారు. ఈ విషయంలో ముందు కాంగ్రెస్ కాస్త వెనుకబడినా.. ఇప్పుడు మాత్రం బీఆర్ఎస్ పదేళ్ళ పాలనలో జరిగిన విధ్వంశాలను బయటకు లాగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి నియోపోలిస్ వరకు హరిత హారం నుంచి కాంక్రీట్ జంగిల్ వరకు గులాబీ పార్టీ పాలనలో జరిగిన కృత్రిమ ప్రకృతి విపత్తు అంటూ కౌంటర్ లు ఇవ్వడం మొదలుపెట్టింది.2014 మరియు 2023 మధ్య లక్షలాది చెట్లను నరికివేసినప్పుడు ఎందుకు మౌనంగా ఉంది గులాబి పార్టీ అంటూ కాంగ్రెస్ మండిపడుతోంది. హరిత హారం పేరుతో అడవులను పెంచాలని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసం దాదాపు 10,000 కోట్ల రూపాయలు వెచ్చించినప్పటికీ, తెలంగాణలో లక్షలాది చెట్లను నాశనం చేసినట్టు కాంగ్రెస్ ఆరోపిస్తోంది. 2015 నుండి 2022 వరకు, కేసీఆర్ సర్కార్ హరితహారం కార్యక్రమం కింద 219 కోట్ల మొక్కలు నాటినట్లు పేర్కొంది, దీని కోసం 9,777 కోట్లు ఖర్చు చేసారు.ఇందులో గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి 5,006.82 కోట్లు, అటవీ శాఖ నుంచి 2,567.12 కోట్లు కేటాయించారు. నాటిన మొక్కలు 85% బతికాయని కేసీఆర్ అప్పట్లో వ్యాఖ్యానించారు. మరి అదే నిజమైతే, తెలంగాణ అటవీ విస్తీర్ణం 21,591 చ.కి.మీ 2014కు నుంచి 2021 నాటికి 21,213 చ.కి.మీకి ఎందుకు తగ్గిపోయింది? అంటూ కాంగ్రెస్ నిలదీస్తోంది. 2014 మరియు 2024 మధ్య, బీఆర్ఎస్ పాలనలో 11,422.47 హెక్టార్ల అటవీ భూమి అధికారికంగా.. అటవీయేతర ప్రయోజనాల కోసం ఉపయోగించింది అప్పటి ప్రభుత్వం.అటవీ సంరక్షణ చట్టాన్ని ఉల్లంఘించి 2016 నుంచి 2019 మధ్య కాలంలోనే 12,12,753 చెట్లను నరికినట్టు కాంగ్రెస్ సాక్ష్యాలతో సహా బయటపెడుతోంది. ఇక కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం లక్ష కోట్లు ఖర్చు చేయగా.. ఇప్పుడు అది ఏ ఉపయోగం లేకుండా ఆగిపోయింది. ఇక ఇందుకోసం 8,000 ఎకరాల్లో అడవిని నరికేశారు. 2016-2019 మధ్య కాలంలో మొత్తం 12 లక్షలకు పైగా చెట్లను గులాబి పార్టీ హయాంలో నరికినట్టు కాంగ్రెస్ మండిపడుతోంది. అప్పుడు లేని పర్యావరణ ప్రేమ, అప్పుడు లేని అడవి జంతువులపై ప్రేమ ఇప్పుడు ఎందుకు అంటూ నిలదీస్తోంది.అటవీ సంరక్షణ చట్టం ఉల్లంఘనలను కేంద్ర ప్రభుత్వం సైతం ధృవీకరించింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ ఆగిపోయినా సరే ఇప్పటి వరకు ఒక్కటంటే ఒక్క నిరసన కార్యక్రమం చేపట్టలేదు. దాని గురించి మీడియాతో మాట్లాడింది లేదు.. సోషల్ మీడియాలో పోస్ట్ లు లేవు. దీనిపై కాంగ్రెస్

తీవ్ర అసహనం వ్యక్తం చేస్తోంది. నిజంగా పర్యావరణవేత్తలమా లేక ట్రెండింగ్ లో ఉన్న అంశాల విషయంలోనా ఆలోచించుకోవాలని సూచిస్తోంది.2014 నుంచి 2023 మధ్య కాలంలో 4,28,437 ఎకరాల భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం విక్రయించింది. కోకాపేట్‌లో, 1 ఎకరం 100 కోట్ల వరకు విక్రయించారు. %ఖూ××జ% మరియు %ఎవీణూ% ఆధ్వర్యంలో వేలం ద్వారా 31,000 కోట్ల రూపాయలను ఆర్జించారు. అప్పుడు పర్యావరణంపై ఈ స్థాయిలో హడావుడి జరగలేదు. పర్యావరణంపై ప్రేమ తప్పు లేదని.. మనం చేసింది ఒప్పు.. రాజకీయ ప్రత్యర్థులు చేసేది తప్పు అని మాట్లాడటం దారుణం అనే అభిప్రాయం సోషల్ మీడియాలో వినపడుతోంది. ఏఐ వీడియోలు, ఫోటోలతో మాజీ ఐటి మంత్రి చేసే పోస్ట్ లు ఆపాలని.. కల్వకుంట్ల కుటుంబ బినామీలు హైదరాబాద్ లో కట్టిన భవనాలలో కొండలను తొలగించిన విషయాన్ని గుర్తు పెట్టుకుని మాట్లాడితే మంచిదని కాంగ్రెస్ హెచ్చరిస్తోంది.

# కవితక్క..దీక్షల అర్థం ఏమిటీ...



**హైదరాబాద్, ఏప్రిల్ 9, పెన్ పవర్:**
ప్రతిపక్షంలో దీక్షలు.. అన్నేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారు కవితక్క?ఇటీవల కల్వకుంట్ల కవిత, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ వివిధ రకాల ఆందోళనలు చేపట్టారు. రైతుల కోసం సన్నచిలక మిర్చి దండలతో, మహిళల కోసం పోస్ట్‌కార్డ్ ఉద్యమంతో, లేదా హస్తకళాకారుల కోసం ఎండిన పంటలతో ఆమె నిరసనలు దృష్టిని ఆకర్షించాయి. ఈ ఆందోళనలు కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో విఫలమైందని, రైతులు, మహిళలు ఇతర వర్గాలను విస్మరిస్తోందని ఆరోపిస్తూ జరిగాయి. తాజాగా ఆమె అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం ఏర్పాటు చేయాలని దీక్ష చేపట్టారు. ఇందిరా పార్కు ఎదుట దీక్ష చేపట్టారు. ఆశ్చర్యం ఏమిటంటే.. నాడు సీఎంగా కేసీఆర్ ధర్నా చౌక్ ఎత్తివేయాలని ఆదేశించారు. విపక్షాలు, కార్మిక సంఘాలు కోర్టుకు వెళ్లి ధర్నా చౌక్ సాధించుకున్నాయి. ఇప్పుడు అదే ధర్నా చౌక్‌లో కవిత ధర్నా చేయడం గమనార్హం. అయితే ధర్నాలు, దీక్షలు ఇప్పుడు చేస్తున్న కవిత.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు పూర్తిగా పరిష్కరించలేదన్న ప్రశ్నలకు కారణమవుతోంది.బీఆర్ఎస్ తెలంగాణలో పదేళ్ల అధికారంలో ఉంది. అయినా కవితప్రస్తుతం ప్రశ్నిస్తున్న ఒక్క పని కూడా చేయలేదు. అయినా నాడు కవిత ఈ అంశాలపై తండ్రిని, అన్నను ఎప్పుడూ ప్రశ్నించలేదు. సామరస్యంగా అయినా సమస్యల పరిష్కారానికి ప్రయత్నించలేదు. నాడు అధికారాన్ని అనుభవించి.. ప్రతిపక్షంలోకి రాగానే సమస్యలు గుర్తుకురావడమే ఆశ్చర్యంగా ఉంది.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కవిత చేస్తున్న ఆందోళనలు, బీఆర్ఎస్‌ను రాజకీయంగా బలోపేతం చేయడానికి, ప్రజల్లో కాంగ్రెస్ అసంతృప్తిని రేకెత్తించడానికి ఉద్దేశించినవిగా కనిపిస్తున్నాయి. అయితే, గతంలో అధికారంలో ఉన్నప్పుడు సాధించలేని కొన్ని సమస్యలపై ఇప్పుడు నిరసనలు చేయడం ప్రజల్లో సందేహాలను రేకెత్తిస్తోంది. ఉదాహరణకు, రైతులకు గిట్టుబాటు ధర కోసం ఇప్పుడు ఆందోళన చేస్తున్న కవిత, అధికారంలో ఉన్నప్పుడు ఈ సమస్యను ఎందుకు పూర్తిగా పరిష్కరించలేదనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.కల్వకుంట్ల కవిత రాజకీయ జీవితం సాంస్కృతిక, సామాజిక, రాజకీయ కార్యక్రమాలతో నిండి ఉంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రైతు బంధు, కాళేశ్వరం, మిషన్ భగీరథ వంటి పథకాలు రాష్ట్రానికి గుర్తింపు తెచ్చాయి. అయితే, కుటుంబ పాలన, స్థానిక సమస్యల పరిష్కారంలో లోపాలు, యువతకు ఉద్యోగ అవకాశాల కొరత వంటి విమర్శలు కూడా ఎదురయ్యాయి. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉంటూ చేస్తున్న ఆందోళనలు రాజకీయ వ్యూహంగా ఉపయోగపడినప్పటికీ, గత పాలనలోని లోటుపాట్లను ప్రజలు గుర్తు చేస్తున్నారు. కవిత ఈ విమర్శలను అధిగమించి, ప్రజల విశ్వాసాన్ని పొందడానికి ఆమె ఆందోళనలు ఆచరణీయ పరిష్కారాలతో కూడి ఉండాల్సిన అవసరం ఉంది.

# దుర్గ గుడి భూముల లీజు పొడిగింపు వివాదం

**విజయవాడ, ఏప్రిల్ 9, పెన్ పవర్:** విజయవాడలో దుర్గ గుడి భూముల లీజు వ్యవహారంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. నగరంలో ప్రధాన ప్రాంతంలో ఉన్న దాదాపు ఆరు ఎకరాల భూమి లీజు గడువు ముగియడంతో దానిని మరోమారు పొడిగించాలని లీజుదారుల నుంచి దేవాదాయ శాఖకు ప్రతిపాదనలు అందాయి. అందులో విద్యా సంస్థను నిర్వహిస్తుండటంతో మరో 50ఏళ్లకు పొడిగించాలని లీజుదారులు అభ్యర్థించారు. యాభై ఏళ్లుగా నామమాత్రపు ధరతో ఉన్న దుర్గగుడి భూముల లీజును మరోసారి పొడిగించే ప్రతిపాదనకు దేవాదాయ శాఖ అభ్యంతం తెలిపింది. యాభై ఏళ్ల తర్వాత ఏమి జరుగుతుందో తెలియనందున ఆలయ భూముల్ని సమగ్రంగా సర్వే చేసి వాటిని శాశ్వతంగగా డిజిటల్ రూపంలో భద్రపరిచిన తర్వాత లీజు ప్రక్రియపై ముందుకు వెళ్లాలని ఆ శాఖ కార్యదర్శి కమిషనర్‌ను ఆదేశించారు. ఈ క్రమంలో దుర్గామల్లేశ్వర దేవస్థానం నుంచి పటమట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు పరిధిలో 5.90ఎకరాల భూమిని లీజుకు తీసుకున్న సిద్ధార్థ అకాడమీ పేరిట లీజు పొడిగించాలని కొందరు అధికారులు, దేవాదాయ శాఖ అధికారులకు మౌఖికంగా సూచించారు. దీంతో లీజు ప్రతిపాదనల్ని దేవాదాయ శాఖ ఎస్టేట్స్, లీగల్ విభాగం క్షుణ్ణంగా అధ్యయనం చేసి చట్ట ప్రకారం సాధ్యం కాదని తేల్చేశారు. యాభై ఏళ్లకు లీజును పొడిగిస్తే అప్పటికి 100ఏళ్లు పూర్తై యాజమాన్య హక్కుల్ని దేవస్థానం కోల్పోతుందని, భూమికి శాశ్వత యజమానులుగా లీజుదారులు అవుతారని అభ్యంతరం అధికారులు అభ్యంతరం తెలిపారు. దీంతో లీజు గడువును తగ్గించి పొడిగించాలనే సూచనలు అందాయి. ఇప్పటికే 50ఏళ్లుగా లీజు కొనసాగుతుండటంతో లీజు పొడిగించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. కొత్తగా మరోసారి లీజుకు తీసుకోవాల్సిందేనని కొత్త చట్టం ప్రకారమే లీజులు పొందాలని వివరణ ఇచ్చారు. ఈ క్రమంలో దుర్గగుడి భూముల లీజు వ్యవహారాన్ని కొలిక్కి తెచ్చే బాధ్యత ఇంఛార్జి హొదాలో ఉన్న ఉన్నతాధికారి భుజాలకు ఎత్తుకున్నారు. పెద్దసార్ ఆదేశించారంటూ అధికారులపై ఒత్తిడి చేయడంతో లిఖిత పూర్వకంగా వివరణలు, ప్రతిపాదనలు ఇస్తే తప్ప తాము ముందుకు వెళ్లలేమని ఆ శాఖ అధికారులు తేల్చేశారు. దేవాదాయ శాఖ భూములు అన్యాక్రాంతం అవుతుండటంతో దేవాదాయ శాఖ చట్టానికి కొన్నేళ్ల క్రితం మార్పులు చేశారు. పాత చట్టంలో లీజుల పొడిగింపుకు అవకాశం ఉన్నా కొత్త చట్టంలో లీజు పొడిగింపు క్లాజ్ లేదని దేవాదాయ శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే 50ఏళ్లుగా లీజులో ఉన్న భూముల్ని మరోసారి పొడిగించడం ప్రస్తుత చట్టం ప్రకారం సాధ్యం కాదని, అలా చేయాలంటే క్యాబినెట్ స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సిందేనని చెబుతున్నారు. దేవాదాయ శాఖ భూమి లీజు వ్యవహారంపై ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకోకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటే భవిష్యత్తులో తలెత్తే న్యాయవివాదాలకు అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని భయపడుతున్నారు. ఈ క్రమంలో భూముల లీజు పొడిగించాలని ఒత్తిడి చేస్తోన్న అధికారినే ఏ నిబంధన ప్రకారం భూముల లీజు పొడిగించాలో ప్రతిపాదనలు పంపాలని దేవాదాయ శాఖ అధికారులు సూచించారు. వ్యవసాయేతర భూమిగా వినియోగంలో ఉన్న భూమి విలువను ఎలా నిర్ణయిస్తారో కూడా స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. ప్రస్తుతం ఎకరాకు లక్షన్నర లీజుగా చెల్లిస్తుండగా 10శాతం పెంపుదలతో లక్షా 65వేలుగా లీజు ధరను ప్రతిపాదించడంపై కూడా దేవాదాయశాఖ అభ్యంతరం చెబుతోంది. చట్టంలో లీజు పొడిగింపు అవకాశం లేనపుడు బహిరంగంగా జరిగే ప్రక్రియలోనే భూమి ధరను ఖరారు చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం అందులో విద్యా సంస్థలు కొనసాగుతుండటంతో బహిరంగ వేలాన్ని మినహాయించినా అద్దె ధరను మాత్రం మార్కెట్ ధరలకు అనుగుణంగా ఖరారు చేయాల్సి ఉంటుందని చెబుతున్నారు. దేవాదాయ శాఖలో ఇన్‌ఛార్జి హొదాలో బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారి లీజు వ్యవహారంలో లిఖిత పూర్వకంగా ప్రతిపాదనలు చేయకుండా ముందుకు వెళ్లలేమని ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి. మౌఖిక ఆదేశాలను పాటిస్తే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు తాము బాధ్యత వహించాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో గతంలో కానూరు గ్రామ పంచాయితీ పరిధిలో సర్వే నంబర్ 282లో ఉన్న 12.39 ఎకరాల భూమిని యాభై ఏళ్లకు లీజుకు ఇవ్వాలని సిద్ధార్థ అకాడమీ 1997 నవంబర్ 25న కోరగా అప్పట్లో దేవాదాయ శాఖ లేవనెత్తిన అభ్యంతరాలను గుర్తు చేస్తున్నారు. దుర్గ గుడి భూముల లీజు వ్యవహారంలో మార్కెట్ ధరలకు అనుగుణంగా లేకపోతే నష్టపోవాల్సి వస్తుందని చెబుతున్నారు. 1975-76 భూమిని లీజుకు ఇచ్చినపుడు మొదటి ఆరేళ్లు రూ.6వేల రుపాయలకు లీజుకు ఇచ్చారని తర్వాతి పదేళ్లకు రూ.7వేలు, తర్వాత పదేళ్లు 8వేలు, ఆ తర్వాత పదేళ్లు 9వేలు, ఆ తర్వాత పదేళ్లు 10వేలు, ఆ తర్వాత ఏడాదికి రూ.11వేల అద్దె చెల్లించేలా యాభై ఏళ్లకు లీజుకు ఇచ్చినట్టు పేర్కొన్నారు. ప్రస్తుతం సిద్ధార్థ అకాడమీ పేరిట విజయవాడ మొగల్రాజపురంలోని సర్వే నంబర్ 76లో 8.22 ఎకరాలు, పటమట సర్వే నంబర్ 17లో 5.98ఎకరాల భూమి సిద్ధార్థ అకాడమీ పేరిట లీజుకు ఉంది. 2012 నాటికి ఈ భూముల విలువ రూ.176.34కోట్లుగా నిర్ధారించారు. పటమటలో ఉన్న భూమికి గజం రూ.30వేల చొప్పున రూ.86.83కోట్లు, మొగల్రాజపురంలో ఉన్న భూమికి గజం రూ.22,500 చొప్పున రూ.89.51కోట్లుగా ఉంది. ప్రస్తుతం ఈ విలువలు భారీగా పెరిగాయని దేవాదాయ శాఖకు వచ్చే ఆదాయం ఆ స్థాయిలో లేదని దేవాదాయ శాఖ వర్గాలు చెబుతున్నాయి.

# సజ్జల స్థానంలో సతీష్ రెడ్డి

**కడప, ఏప్రిల్ 9, పెన్ పవర్:** వైయస్సార్ కాంగ్రెస్ లో జగన్మోహన్ రెడ్డి విధేయత కలిగిన నేతలు చాలామంది ఉన్నారు. ఆయన చుట్టూ పార్టీకి స్తంభాల వ్యవహరించే నాయకులు ఉన్నారు. అయితే వారిపై 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత అనేక రకాల ఆరోపణలు వచ్చాయి. విమర్శలు వ్యక్తమయ్యాయి. వారి పేరు చెప్పి చాలామంది నేతలు పార్టీకి గుడ్ బై చెప్పారు. అయితే ఆ కీలక నాయకుల్లో ఒకరైన విజయసాయిరెడ్డి సైతం పార్టీ నుంచి బయటికి వెళ్లిపోయారు. జగన్మోహన్ రెడ్డి పార్టీ ఏర్పాటు చేయక ముందు నుంచే ఆయనకు సన్నిహితుడు విజయసాయిరెడ్డి. వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి ఆడిటర్ గా ఉన్న విజయసాయి కాలక్రమంలో జగన్మోహన్ రెడ్డికి అత్యంత నమ్మిన బంటుగా మారిపోయారు. అటువంటి వ్యక్తి పార్టీ నుంచి బయటకు వెళ్లే క్రమంలో అనేక రకాల ఆరోపణలు చేశారు. కోటరీని మార్చుకోకుంటే మాత్రం జగన్మోహన్ రెడ్డికి ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. పరోక్షంగా వైవి సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి ల పై సంచలన ఆరోపణలు చేశారు విజయసాయిరెడ్డి. అయితే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి పార్టీలో కీలక నియామకాలు చేపడుతున్నారు. అందులో భాగంగా సజ్జల రామకృష్ణారెడ్డి బాధ్యతల నుంచి తొలగిస్తుండడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత సజ్జల చుట్టూ వివాదాలు నడిచాయి. చాలామంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్లు సజ్జలపై ఆరోపణలు చేశారు. ఆయన తీరుతోనే పార్టీకి నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. అయినా సరే జగన్మోహన్ రెడ్డి మాత్రం సజ్జల రామకృష్ణారెడ్డికి అవకాశం ఇస్తూనే ఉన్నారు. ఏకంగా ఆయనకు రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా నియమించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ



శ్రేణులను సమన్వయం చేసుకునే బాధ్యతలు అప్పగించారు. ఇటీవల విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యల నేపథ్యంలో సజ్జలను జగన్మోహన్ రెడ్డి మార్పు చేయడం మాత్రం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇప్పటికే సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు భార్గవరెడ్డిని సోషల్ మీడియా ఇన్చార్జి పదవి నుంచి తొలగించారు. ఇప్పుడు సజ్జల రామకృష్ణారెడ్డికి సైతం రాష్ట్ర సమన్వయకర్త పదవి నుంచి తొలగించారు. దీంతో జగన్మోహన్ రెడ్డికి తత్వం బోధపడినట్లు అయింది. మరోవైపు సజ్జల రామకృష్ణారెడ్డి ఖాళీ చేసిన రాష్ట్ర సమన్వయకర్త పదవిని తన సొంత నేతకు అప్పగించుకోవాలని చూస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. 2024 ఎన్నికలకు ముందు టిడిపి నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన సతీష్ రెడ్డికి ఇవ్వాలని ఒక నిర్ణయానికి వచ్చారు. సతీష్ రెడ్డి సుదీర్ఘకాలం వైయస్సార్ కుటుంబం పై పోటీ చేస్తూ వచ్చారు. ముందుగా రాజశేఖరరెడ్డి, తరువాత జగన్మోహన్ రెడ్డి లపై పోటీ చేస్తూ వచ్చిన ఆయనకు 2024 ఎన్నికల్లో టికెట్ నిరాకరించారు చంద్రబాబు. ఆ ఎన్నికల్లో బీటెక్ రవికి అవకాశం కల్పించడంతో బయటకు వచ్చేసారు సతీష్ రెడ్డి. అయితే పార్టీ ఓటమి తర్వాత కూడా జగన్మోహన్ రెడ్డి పై అభిమానంతో అదే పార్టీలో కొనసాగుతున్నారు. చాలా యాక్టివ్ గా పని చేస్తున్నారు. అందుకే రాష్ట్ర సమన్వయ బాధ్యతలను సతీష్ రెడ్డికి అప్పగించాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం సాగుతోంది. అయితే సజ్జల రామకృష్ణారెడ్డికి వేరే బాధ్యతలు అప్పగిస్తారని తెలుస్తోంది. కానీ సజ్జలను రాష్ట్ర సమన్వయకర్త బాధ్యతలు నుంచి తొలగిస్తే మాత్రం ఆయన ఇబ్బంది పడక తప్పదు. ఇప్పటికే సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు అజ్ఞాతంలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కేసులకు భయపడి దూరంగా వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. ఇటువంటి సమయంలో సజ్జల రామకృష్ణారెడ్డికి సైతం ఆ పదవులను దూరం చేస్తుండడం మాత్రం కొత్త ఆలోచనలు తెరపైకి వస్తున్నాయి. సజ్జలకు పొమ్మనలేక పొగ పెడుతున్నారా అన్న అనుమానాలు కూడా తలెత్తుతున్నాయి.

# తీరానికి వాడేసుకుంటున్న కూటమి సర్కార్

**కాకినాడ, ఏప్రిల్ 9, పెన్ పవర్:** ఏపీ సీఎం చంద్రబాబు అంది వచ్చిన ఏ అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటుకు సైతం ఆయన ప్రయత్నిస్తూనే ఉన్నారు. అటు కేంద్రం సైతం ఏపీకి అత్యంత ప్రాధాన్యమిస్తోంది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల విషయంలో ఇప్పటికే దూకుడుగా ఉంది ఏపీ ప్రభుత్వం. కొద్ది నెలల కిందట విశాఖ కేంద్రంగా రెండున్నర లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి పరిశ్రమలకు శంకుస్థాపన చేశారు ప్రధాని మోదీ. ఇప్పుడు ఉత్తరాంధ్రలో నేవీకి సంబంధించి యుద్ధ నౌకల కేంద్రంతో పాటు ఆయుధ డిపో ఏర్పాటుకు కేంద్రం ముందుకు వచ్చింది. ఈ విషయంలో చంద్రబాబు అత్యంత చొరవ తీసుకుంటున్నారు. ఇండియన్ నేవీ కి భూములను కేటాయించి.. ఇక్కడ ఏర్పాటు అయ్యేలా కేంద్రాన్ని ఒప్పిస్తున్నారు. తూర్పు కోస్తాప్రాంతంగా విశాఖకు గుర్తింపు ఉంది. ఇప్పటికే నేవీ కార్యకలాపాలకు కేంద్రంగా మారింది విశాఖ నగరం. తూర్పు కోస్తా తీర పరిరక్షణకు ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది మొదలు.. నావీ సేవలను విస్తృత పరుస్తూ వస్తోంది. అందులో భాగంగా దేశానికి అవసరమైన యుద్ధ నౌకల తయారీ కేంద్రం, ఆయుధ డిపోను ఉత్తరాంధ్రలో ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి స్థలం అవసరం అని కేంద్రం కోరింది. దానికి భూమిని సమకూర్చే పనిలో పడింది చంద్రబాబు సర్కార్. ఈ రెండు ఏర్పాటు అయితే ఏపీకి జాతీయ పరంగా ప్రత్యేక గుర్తింపు దక్కినట్టే. ఉద్యోగ ఉపాధి అవకాశాలు సైతం మెరుగుపడే అవకాశం ఉంది. ప్రస్తుతం విశాఖ కేంద్రంగా తూర్పు కోస్తా నావికాదళం కొనసాగుతోంది. దేశంలోనే విస్తృత సేవలు అందిస్తోంది ఈ ప్రాంతీయ కార్యాలయం. ఇప్పుడు మరో ముందడుగు వేసింది. విశాఖకు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాంబిల్లిలో యుద్ధనౌకల నిల్వ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తోంది నావికాదళం. దీనికి గాను రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించింది. దీనిపై శరవేగంగా స్పందించింది చంద్రబాబు సర్కార్. అక్కడ భూముల




ఏర్పాటుకు సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాంబిల్లిలో 32 యుద్ధ నౌకలు నిలిపేలా ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. అనుసంధానంగా కేంద్ర ప్రభుత్వమే ఒక పోర్టు ఏర్పాటు చేయనుంది. అదే జరిగితే భారీ ఎత్తున ఉద్యోగాల కల్పన జరుగుతుందని నావికాదళం అధికారులు చెబుతున్నారు. ఇంకోవైపు విజయనగరం జిల్లా బాడంగిలో నావికాదళానికి సంబంధించి ఆయుధ డిపో ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గతంలో అక్కడ ఒక ఎయిర్పోర్ట్ ఉండేది. కాలక్రమంలో అది కనుమరుగయింది. కానీ ఆ ఎయిర్ క్రాఫ్ట్ భూములు మాత్రం రైతుల ఆధీనంలో ఉన్నాయి. ఒకవైపు అదే జిల్లాలోని భోగాపురంలో అంతర్జాతీయ ఎయిర్పోర్ట్ నిర్మాణం.. ఇంకోవైపు రైల్వే మార్గం.. మరోవైపు జాతీయ రహదారులు ఉన్నాయి. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకుని బాడంగిలో నావికాదళం ఆయుధం డిపో ఏర్పాటుకు దేశస్థాయి అధికారులు సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

మొత్తానికి అయితే చంద్రబాబు సర్కార్ తీర ప్రాంతాన్ని రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు వినియోగించుకుంటోంది. ఇప్పటికే విశాఖను పర్యాటకంగా, పారిశ్రామిక హబ్ గా మార్చేందుకు చంద్రబాబు సర్కార్ కృత నిశ్చయంతో ఉంది. ఐటీ పరంగా చాలా సంస్థలను ఇక్కడ నెలకొల్పేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. పలు అంతర్జాతీయ సంస్థలు సైతం తమ వ్యాపార కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధపడుతున్నాయి. ఒకవైపు పారిశ్రామికం, ఇంకో వైపు ఐటి, మరోవైపు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటుతో విశాఖ దేదీప్యమానంగా వెలగనుంది. దేశంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాల సరసన చేరనుంది.

# బిగ్ బాస్ లోకి అలేఖ్య చిట్టి పికెల్స్' సిస్టర్స్



**రాజమండ్రి ఏప్రిల్ 9, పెన్ పవర్:** ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది ఎవరైనా ఉన్నారంటే వారు 'అలేఖ్య చిట్టి పికెల్స్' సిస్టర్స్. గత 4 రోజులుగా నెట్టింట వీరిపై ఒకటే ట్రోల్స్, మీమ్స్, క్లారిఫికేషన్ వీడియోస్, అపాలజీ వీడియోస్. చాలాకాలంగా పచ్చళ్ల వ్యాపారం చేస్తూ కస్టమర్లపై బూతులతో విరుచుకుపడడంతో వీరిపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలోనే ప్రముఖ రియాల్టీ షో బిగ్ బాస్‌లో అలేఖ్య చిట్టి, రమ్య సిస్టర్స్‌లో ఒకరికి ఛాన్స్ వస్తుందనే వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. బిగ్ బాస్ సీజన్ 9 త్వరలోనే కొన్ని నెలల్లో ప్రారంభం కానుండగా.. ప్రతి ఏడాది ఆగస్ట్ లేదా సెప్టెంబర్ ఫస్ట్ వీక్‌లో ప్రోగ్రాం స్టార్ట్ అయ్యే అవకాశం ఉంది. ఈ క్రమంలో కంటెస్టెంట్స్ ఎంపిక, బిగ్ బాస్ ప్రోగ్రాం నిర్వహణ పనుల్లో టీం ఉంది. సోషల్ మీడియాలో బాగా పాపులర్ అయిన వారికి, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు బిగ్ బాస్ ఎంట్రీ దక్కుతుంది. 'అలేఖ్య చిట్టి పికిల్స్' సిస్టర్స్‌పై మీమ్స్, ట్రోల్స్, వీడియోలు 100 మిలియన్స్‌కు పైగా వీడియోలతో ట్రెండ్ అవుతున్నాయి. దీంతో వీరిలో ఒకరికి ఛాన్స్ దక్కే అవకాశాలున్నాయని నెట్టింట చర్చ సాగుతోంది. అలేఖ్య చిట్టి పికెల్స్' సిస్టర్స్‌లో రీల్స్‌తో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్న రమ్యకే ఆ అవకాశం ఉంటుందని నెటిజన్లు అంటున్నారు. మోడ్రన్ డ్రెస్సుల్లో ఆమె చేసిన రీల్స్ ఎక్కువగా ట్రెండ్ అవుతుండడమే దీనికి కారణమని చెబుతున్నారు. తాజాగా, జియో హాట్ స్టార్‌లో పికిల్స్‌కు సంబంధించి ఓ సీన్ సైతం వీడియో షేర్ చేశారు. ప్రభాస్ ఛత్రపతి సినిమాలో ఓ సీన్‌తో వీడియో విడుదల చేశారు. తాజాగా, బిగ్ బాస్ ఆదిరెడ్డి కూడా తన యూట్యూబ్ ఛానల్‌లో ఈ విషయంపై స్పందించారు. వారిలో ఒకరు బిగ్ బాస్‌కు రావొచ్చనే అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజమండ్రి వేదికగా 'అలేఖ్య చిట్టి పికిల్స్' పేరుతో ముగ్గురు సిస్టర్స్ సుమ కంచర్ల, అలేఖ్య చిట్టి, రమ్య మోక్ష కంచర్ల (రమ్య గోపాలకృష్ణ) సోషల్ మీడియాలో పచ్చళ్ల వ్యాపారం ప్రారంభించారు. వీరిలో రమ్య తన రీల్స్‌తోనూ పాపులర్ అయ్యారు. తమను విమర్శించిన వారిపై అంతేస్థాయిలో సోషల్ మీడియా వేదికగా విమర్శలు సైతం చేశారు. అయితే పచ్చళ్ల ధరలు ఎక్కువగా ఉన్నాయంటూ ప్రశ్నించిన ఓ నెటిజన్‌కు వీరిలో ఓ అమ్మాయి అలేఖ్య అతనిపై బూతులతో విరుచుకుపడింది. ఈ ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఇదే సమయంలో తమను కూడా అలానే తిట్టిందంటూ మరిన్ని ఆడియో లీక్స్ బయటకు వచ్చాయి. దీంతో ముగ్గురు అక్కాచెల్లెళ్లపై ట్రోలింగ్ మొదలైంది. అంత దారుణంగా ఎలా తిడతారంటూ కామెంట్స్ చేశారు. దీంతో అక్క సుమ కంచర్ల తాను తిట్టలేదని.. తనను ట్రోల్ చెయ్యొద్దని వేడుకున్నారు. ఈ అంశంపై వివాదం ముదురుతున్న వేళ అలేఖ్య ఎట్టకేలకు సారీ చెప్పారు. తాను తప్పు చేశానని.. తాను ఎవరినైతే ఇప్పటివరకూ తిట్టానో వాళ్లందర్నీ సారీ అడుగుతున్నట్లు ఓ వీడియో విడుదల చేశారు. దీంతో ఈ వివాదానికి ఎండ్ కార్డ్ పడినట్లే అనిపిస్తున్నప్పటికీ ఇంకా ట్రోలింగ్ మాత్రం కొనసాగుతూనే ఉంది.

# రజనీని అడ్డంగా బుక్ చేస్తున్న ఎంపీ

**గుంటూరు, ఏప్రిల్ 9, పెన్ పవర్:** వైసిపి నేతల విషయంలో టిడిపి నేతలు కొంతమంది కఠినంగానే వ్యవహరిస్తున్నారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు కొంతమంది టీడీపీ నేతలు గతంలో తమ ఇబ్బంది పెట్టిన నాయకుల విషయంలో వెనక్కు తగ్గడం లేదు. ఈ విషయంలో పల్నాడు జిల్లా ముందుంటుంది. నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు వర్సెస్ చిలకలూరిపేట మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి విడుదల రజిని ల మధ్య వాతావరణం చినికి చినికి గాలి వానగా మారింది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ఎంపీ కంటే మంత్రిగా ఉన్న రజిని పవర్ ఫుల్ గా ఉండేవారు. ఆమె మాటకు వైసీపీ అధిష్టానం వద్ద కాస్త వెయిట్ ఎక్కువగా ఉండేది. దీనితో రజిని ఆడిందే ఆట పాడిందే పాటగా ఉండేది. దీనికి తోడు అధికారులు కూడా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆమెకు పెద్ద ఎత్తున సహకరించిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఇలా సహకరించబట్టే ఐపీఎస్ అధికారులను అడ్డం పెట్టుకుని.. ఒక స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి ఏకంగా రెండు కోట్ల రూపాయలు రజనీ తీసుకున్నారు అనేది టీడీపీ ప్రధాన ఆరోపణ. ఇక రజనీ విషయంలో లావు కృష్ణదేవరాయలు ఇప్పుడు దూకుడుగా ఉన్నారు. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసిన తర్వాత మీడియా సమావేశం ఏర్పాటు చేసి.. లావు కృష్ణదేవరాయలపై ఆరోపణలు చేసిన రజిని ఆ తర్వాత ఎంపీ ఇచ్చిన స్ట్రోక్ కి కంగుతిన్నారు. ఆమె మొదలు పెట్టారని తాను ఆపే ప్రసక్తే లేదని.. ఇది ఎక్కడ వరకు వెళుతుందో చూడాలంటూ లావు కృష్ణదేవరాయలు ఘాటుగా మాట్లాడారు. చాలెంజ్ కు తగ్గట్టు ఇప్పుడు రజిని వ్యవహారాలపై ఆయన దూకుడుగా వ్యవహరిస్తున్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంతో పాటుగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆమె చేసిన అక్రమాలకు.. సంబంధించి నివేదికలను నేరుగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో పాటుగా కేంద్ర ప్రభుత్వం పెద్దలకు కూడా ఇస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రైతుల భూముల విషయంలో ఆమె అనుసరించిన వైఖరి, పాల్పడిన అక్రమాలపై సాక్షా లతో సహా ఆయన ఆధారాలను సేకరించినట్లు సమాచారం. ఆమె మరిది గోపిని అడ్డం పెట్టుకొని ఆమె పెద్ద ఎత్తున చిలకలూరిపేట నియోజకవర్గంలో అక్రమాలకు పాల్పడ్డారు అనేది ఎంపీ ఆరోపణ. ఇప్పుడు వాటిని రుజువు చేసేందుకు పక్కా.. ఆధారాలతో ఆయన రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. తాజాగా చిలకలూరిపేటలో జరిగిన పబ్లిక్ గ్రీవెన్స్ లో కొంతమంది రైతులు తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు కూడా చేసారు. రజినీ పై చర్యలు తీసుకోవాలని ఆమె మరిది గోపి పై కేసు నమోదు చేయాలని కోరారు. ఇలాగే మరికొన్ని కేసులు బయటకు వచ్చే అవకాశాలు కనబడుతున్నాయి. స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించిన వ్యవహారంలో ఏసీబీ అధికారులు గవర్నర్ అనుమతి తీసుకునే కేసు నమోదు చేశారు. దీనితో భవిష్యత్తులో రజనీకి ఇబ్బందులు తప్పవని.. ముఖ్యంగా లావు కృష్ణదేవరాయల నుంచి ఆమె మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొక తప్పదని, ఇదే ఆమె రాజకీయ జీవితాన్ని నాశనం చేసినా ఆశ్చర్యం లేదంటూ కొంతమంది కామెంట్ చేస్తున్నారు.

# టీడీపీ నేతలదే హవా...

**విజయనగరం, ఏప్రిల్ 9, పెన్ పవర్:** ఏపీలో కూటమి ఏకపక్ష విజయం దక్కించుకున్న జిల్లాల్లో విజయనగరం ఒకటి. దాదాపు అన్ని నియోజకవర్గాలను కైవసం చేసుకుంది కూటమి. బలమైన బొత్స సామ్రాజ్యం కూలిపోయింది. ఆ కుటుంబంలో ప్రతి ఒక్కరూ ఓటమి చవిచూశారు. అయితే ఇంతటి విజయాన్ని నిలుపుకోలేని స్థితిలో ఉంది కూటమి. అధికారంలోకి వచ్చిన పది నెలలకే విభేదాల పర్వం మొదలైంది. పతాక స్థాయికి చేరుకుంది. ముఖ్యంగా జనసేన ప్రాతినిధ్యం వహిస్తున్న నెల్లిమర్లలో పరిస్థితి నానాటికీ తీసికట్టుగా మారుతోంది. ఇక్కడ జనసేన ఎమ్మెల్యే వర్సెస్ టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి అన్నట్టు పరిస్థితి మారింది. రెండు పార్టీల అధినాయకత్వాలు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా ఈ ఇద్దరు నేతలు పట్టించుకోవడం లేదు. దీంతో ఇక్కడ కూటమిలో అడ్డగోలు చీలిక కనిపిస్తోంది.

2024 ఎన్నికల్లో పొత్తులో భాగంగా నెల్లిమర్ల నియోజకవర్గాన్ని జనసేనకు కేటాయించారు. ఆ పార్టీ తరఫున లోకం మాధవి పోటీ చేశారు. టిడిపి శ్రేణులు సహకరించడంతో భారీ మెజారిటీతో గెలిచారు. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మాధవి టిడిపి శ్రేణులను నిర్లక్ష్యం చేస్తున్నారన్న విమర్శ ఉంది. టిడిపిని కాదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి జనసేనలో చేరిన వారికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. తనకంటూ నియోజకవర్గంలో ఒక సొంత క్యాడర్ను తయారు చేసుకునే పనిలో పడ్డట్టు తెలుస్తోంది. 2019లో కేవలం 5000 ఓట్ల వరకు మాత్రమే తెచ్చుకున్నారు మాధవి. అందుకే ముందు జాగ్రత్త చర్యగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను తన వైపు తిప్పుకోవాలని చూస్తున్నారు. గత ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తూ వచ్చారు నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు. తనకే టికెట్ వస్తుందని ఆయన ఆశలు పెట్టుకున్నారు. పార్టీ కోసం బాగానే ఖర్చు పెట్టారు. లోకేష్ పాదయాత్ర ముగింపును తన నియోజకవర్గంలో ఏర్పాటు చేయించారు. అయితే ఇక్కడ టిడిపికి మాజీమంత్రి పతివాడ నారాయణస్వామి నాయుడు ఉండేవారు. ఆయన వయోభారంతో పక్కకు తప్పుకోవడంతో బంగార్రాజుకు నియోజకవర్గ టిడిపి బాధ్యతలు అప్పగించారు. దీంతో తనకు టికెట్ ఖాయమని భావించిన కర్రోతు బాగానే కష్టపడ్డారు. పొత్తులో భాగంగా ఈ సీటును జనసేనకు కేటాయించడంతో బాధపడ్డారు. కానీ చంద్రబాబు సముదాయించడంతో జనసేన అభ్యర్థి లోకం మాధవి గెలుపు కోసం కృషి చేశారు. అయితే ఇప్పుడు అదే కర్రోతును నిర్లక్ష్యం చేస్తున్నారు ఎమ్మెల్యే మాధవి. టిడిపి క్యాడర్ తో పాటు నాయకత్వాన్ని నిర్వీర్యం చేసే పనిలో పడ్డారు. అందుకే ఇక్కడ విభేదాలు రోజు రోజుకు ముదురుతున్నాయి. పతాక స్థాయికి చేరుకుంటున్నాయి. ఎత్తుకు పైఎత్తులు అన్నట్టు సాగుతున్నాయి.

## జట్టుకు భారంగా మారాడంటూ విమర్శలు... ధోనీపై రాబిన్ ఉతప్ప ఆసక్తికర వ్యాఖ్యలు

- ఈ ఐపీఎల్ సీజన్‌లో ఆశించిన స్థాయిలో ఆడలేకపోతున్న సీఎస్‌కే
- ఆడిన ఐదు మ్యాచుల్లో నాలుగింట ఓటమి
- ధోనీ జట్టుకు భారంగా మారాడనే వ్యాఖ్యలు
- చెన్నై టీమ్‌కు ధోనీ ఎప్పటికీ సమస్య కాదన్న రాబిన్ ఉతప్ప
- ప్రస్తుతం జట్టు మార్పు దశలో ఉందన్న మాజీ ప్లేయర్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ ఐపీఎల్ సీజన్‌లో ఆశించిన స్థాయిలో ఆడలేక చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) అభిమానులను తీవ్రంగా నిరాశపరుస్తున్న విషయం తెలిసిందే. వరుసగా నాలుగు ఓటములతో ఆ జట్టు ప్రస్తుతం పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. ఆడిన ఐదు మ్యాచ్ లలో ఒక్క విజయం మాత్రమే నమోదు చేసింది. నిన్నటి మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్)పై చివరి వరకు పోరాడినా విజయాన్ని మాత్రం అందుకోలేక పోయింది. 18 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. ఇక మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ గత నాలుగు మ్యాచుల్లో లోయర్ ఆర్డర్ బ్యాటింగ్‌కు రాగా... నిన్న మాత్రం ప్రమోషన్ పొంది ఐదో స్థానంలో క్రీజులోకి వచ్చాడు. 12 బంతుల్లోనే 27 రన్స్ బాదాడు. కాగా, ఈ మ్యాచ్ ముందు వరకు ధోనీ జట్టుకు భారంగా మారాడనే వ్యాఖ్యలు వినిపించాయి. ఈ నేపథ్యంలో సీఎస్‌కే మాజీ ప్లేయర్ రాబిన్ ఉతప్ప... ఎంఎస్‌డీ విషయమై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. చెన్నై టీమ్‌కు ధోనీ విషయం ఎప్పటికీ సమస్య కాదని, ప్రస్తుతం జట్టు మార్పు దశలో ఉందని పేర్కొన్నాడు.

రాబిన్ ఉతప్ప మాట్లాడుతూ... "ధోనీ బ్యాటింగ్ ఆర్డర్‌పై ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు. చెన్నై జట్టుకు ఒక భారంగా ధోనీ ఎప్పటికీ మారడు. అతని ఆటతీరులో దూకుడు లేదనే వ్యాఖ్యలు సరికాదు. రాబోయే కాలంలో సీఎస్‌కే నుంచి ఏం ఆశిస్తున్నారనేది ఎంఎస్‌డీకి బాగా తెలుసు. ఇప్పుడు చెన్నై సూపర్ కింగ్స్ జట్టు మార్పుల దశలో ఉంది. తప్పకుండా అన్ని సమస్యలకు ముగింపు దక్కుతుందని ఆశిస్తున్నా" అని మాజీ ఆటగాడు అన్నాడు.

## మా లీగ్ మొదలవుతుంది.. IPL వదిలేసి PSL చూస్తారు: పాకిస్థాన్ స్టార్ పేసర్






**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ అభిమానులని అలరించడానికి మరో ధనాధన్ టీ20 లీగ్ సిద్ధంగా ఉంది. మరో రెండు రోజుల్లో పాకిస్థాన్ సూపర్ లీగ్ 2025 పదో ఎడిషన్ ప్రారంభం కానుంది. ఏప్రిల్ 11న ప్రారంభం కానున్న ఈ టోర్నీ మే 18న ఫైనల్ తో ముగుస్తుంది. ఈ టోర్నీ ప్రారంభానికి ముందు పాకిస్థాన్ లో పండగ వాతావరణం నెలకొంది. తొలిసారి పాకిస్థాన్ సూపర్ లీగ్ ఐపీఎల్ తో పోటీ పడనుండడం ఆసక్తికరంగా మారింది. ఐపీఎల్ తర్వాత పాకిస్థాన్ సూపర్ లీగ్ ను ఎక్కువగా చూసేందుకు అభిమానులు ఆసక్తి చూపిస్తారు. ఈ సారి రెండు లీగ్స్ క్లాష్ అవ్వడంతో క్రికెట్ ఫ్యాన్స్ కు డబుల్ కిక్ లభించనుంది.

ఈ టోర్నీకి ముందు పాకిస్థాన్ స్టార్ ఫాస్ట్ బౌలర్ హసన్ అలీ సంచలన వ్యాఖ్యలు చేశాడు. తన బోల్డ్ స్టేట్ మెంట్ తో ఆశ్చర్యానికి గురి చేశాడు. హసన్ మాట్లాడుతూ.. "అభిమానులు మా టోర్నమెంట్‌ను చూస్తారు. మా టోర్నమెంట్ లో ఫ్యాన్స్ కు మంచి వినోదం దొరుకుతుంది. మేము పాకిస్థాన్ సూపర్ లీగ్ లో బాగా ఆడితే ప్రేక్షకులు ఐపీఎల్ వదిలేసి మా లీగ్ చూస్తారు". అని చెప్పాడు. హసన్ పాకిస్థాన్ సూపర్ లీగ్ లో కరాచీ సూపర్ కింగ్స్ తరపున వార్నర్ కెప్టెన్సీలో ఆడనున్నాడు. ఇప్పటివరకు ఈ టోర్నీలో 82 మ్యాచ్ ల్లో 108 వికెట్లు పడగొట్టాడు. మరో 6 వికెట్లు తీస్తే ఈ లీగ్ లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ గా చరిత్ర సృష్టిస్తాడు. డిఫెండింగ్ ఛాంపియన్స్ గా ఇస్లామాబాద్ యునైటెడ్ బరిలోకి దిగుతుంది. టోర్నీ తొలి మ్యాచ్ లో లాహోర్ ఖలందర్స్ తో ఇస్లామాబాద్ యునైటెడ్ తలపడనుంది. రావల్పిండి వేదికగా ఈ మ్యాచ్ జరుగుతుంది. రావల్పిండి క్వాలిఫైయర్ 1తో సహా టోర్నమెంట్‌లోని 11 మ్యాచ్ లకు ఆతిథ్యం ఇవ్వనుంది. లాహోర్‌లోని ఐకానిక్ గడాఫీ స్టేడియంలో ఫైనల్, ఎలిమినేటర్స్ తో సహా మొత్తం 13 మ్యాచ్ లు జరుగుతాయి. కరాచీలోని నేషనల్ స్టేడియం, ముల్తాన్ చెరో ఐదు మ్యాచ్ లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. మొత్తం 6 జట్లు (ఇస్లామాబాద్ యునైటెడ్, లాహోర్ ఖలందర్స్, పెషావర్ జల్మీ, క్వెట్టా గ్లాడియేటర్స్, కరాచీ కింగ్స్, ముల్తాన్ సుల్తాన్స్) టైటిల్ కోసం తలపడనున్నాయి.

## అప్పుడు వరల్డ్ కప్ ఫైనల్.. ఇప్పుడు ఐపీఎల్: యాక్టింగ్‌తో మ్యాచ్ ఫలితాన్ని మార్చేసిన పంత్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో మంగళవారం (ఏప్రిల్ 8) మధ్యాహ్నం జరిగిన మ్యాచ్ లో కోల్‌కతా నైట్ రైడర్స్ పై లక్నో సూపర్ జయింట్స్ థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన హై స్కోరింగ్ మ్యాచ్ లో 4 పరుగుల తేడాతో గెలిచి ఊపిరి పీల్చుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన లక్నో నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 238 పరుగుల భారీ స్కోర్ చేసింది. లక్ష్య ఛేదనలో కోల్‌కతా నైట్ రైడర్స్ 7 వికెట్లను 234 పరుగులు చేసి ఓడిపోయింది. భారీ స్కోర్ కళ్ళ ముందు కనబడుతున్నా కోల్‌కతా పోరాడిన తీరు అద్భుతం. టాపార్డర్ లో సునీల్ నరైన్ (13 బంతుల్లో 30) తో పాటు కెప్టెన్ రహానే (35 బంతుల్లో 61:8 ఫోర్లు, 2 సిక్సర్లు) ధాటిగా ఆడారు. నరైన్ ఔటైనప్పటికీ వెంకటేష్ అయ్యర్ తో రహానే ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్లాడు. ఇద్దరూ జాగ్రత్తగా ఆడడంతో కేకేఆర్ విజయం దిశగా పయనించింది. 12 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసిన కేకేఆర్ మరో 8 ఓవర్లలో 90 పరుగులు చేస్తే గెలుస్తుంది. చేతిలో 8 వికెట్లు ఉండడంతో కేకేఆర్ విజయం ఖాయమనిపించింది.

ఈ దశలో లక్నో కెప్టెన్ రిషబ్ పంత్ తన తెలివిని ప్రదర్శించాడు. తనకు తిమ్మిర్లు వచ్చాయని ఫిజియోనీ పిలిపించాడు. దీంతో గ్రౌండ్ లో కాసేపు ఆటకు అంతరాయం కలిగింది. మధ్యలో బ్రేక్ రావడం లక్నోకి బాగా కలిసి వచ్చింది. 13 ఓవర్ నుంచి కోల్ కతా వరుసగా వికెట్లను కోల్పోతూ వస్తుంది. 7 ఓవర్లలో 77 పరుగులు చేయాల్సిన దశలో రహానే ఔట్ కావడంతో కోల్‌కతా ఒక్కసారిగా కుప్పకూలింది. ఆ తర్వాత వెంటనే రఘువంశీ, రమణ్ దీప్ సింగ్ పెవిలియన్ కు చేరారు. ఆండ్రీ రస్సెల్, వెంకటేష్ అయ్యర్ పెవిలియన్ బాట పట్టడంతో కేకేఆర్ ఓటమి దిశగా పయనించింది. చివర్లో రింకూ సింగ్ పోరాడినప్పటికీ విజయానికి 4 పరుగుల దూరంలో నిలిచిపోయింది. టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్లో వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ తెలివితేటలు భారత్ కు కప్ అందించడంలో సహాయం చేశాయి. క్లాసెన్, మిల్లర్ మ్యాచ్ ముగించేలా ఉన్న సమయంలో గాయం సాకుతో పంత్ సమయాన్ని వృథా చేశాడు. ఇలా చేయడం టీమిండియాకు అనుకూలంగా మారింది. ఆ నాలుగైదు నిమిషాలలో క్లాసెన్ ఏకాగ్రత కోల్పోయాడు తెలిపాడు. ఫైనల్ తర్వాత తాను కావాలనే యాక్టింగ్ చేశానని పంత్ చెప్పడం విశేషం. మరోసారి ఐపీఎల్ లో పంత్ అదే సీన్ రిపీట్ చేయడం లక్నో విజయానికి కారణమైంది.

# కీర్తి లీగ్ లోనే ఉంది.. రుక్మిణి ఛాన్స్ కొట్టేసింది..!

ట్రెండీ అవుట్‌ఫిట్‌లో తమన్నా సాసీ లుక్






మహానటిగా సినీ ప్రియుల మన్ననలను పొందిన కీర్తి సురేష్ నటిగా తనని తాను ప్రూవ్ చేసుకుంటూ వచ్చింది. ఎలాంటి ఛాలెంజింగ్ రోల్ అయినా కూడా తన దాకా వస్తే పాత్రలో పరకాయ ప్రవేశం చేసి అదరగొట్టేస్తుంది అమ్మడు. ఐతే పెళ్లి తర్వాత ఎవరికైనా అవకాశాలు కాస్త సన్నగిల్లుతాయన్న పరిస్థితి ఉంటుంది. ఐతే కీర్తి సురేష్ విషయంలో కూడా అలాంటిది ఉంటుందని అనుకున్నారు. కానీ ఆమెకు వస్తున్న ఆఫర్లు చూస్తే అది నిజం కాదన్నదని అర్థమవుతుంది.

ముఖ్యంగా పెళ్లైన కీర్తి సురేష్ ఒక ఆరు నెలలుగా ఎలాంటి కొత్త సినిమాకు సైన్ చేయలేదు. ఐతే ఆ టైం లో కీర్తి పని అయిపోయిందని అనుకున్నారు అందరు. కానీ వరుసగా ఆమె సైన్ చేసిన సినిమాల గురించి బయటకు వస్తున్న న్యూస్ లు చూసి అందరు షాక్ అవుతున్నారు. కీర్తి సురేష్ తెలుగులో రెండు భారీ సినిమాలకు సైన్ చేసిందని తెలుస్తుంది. కీర్తి ఇప్పటికే విజయ్ దేవరకొండతో కలిసి జత కడుతున్నట్టు టాక్. విజయ్ దేవరకొండతో రవికిరణ్ కోలా డైరెక్షన్ లో వస్తున్న సినిమాలో కీర్తి లక్కీ ఆఫర్ అందుకుంది. ఈ సినిమాలో ముందు సప్త సాగరాలు దాటి హీరోయిన్ రుక్మిణి వసంత్ ని తీసుకోవాలని అనుకున్నారట. ఆ సినిమా కన్నడలో హిట్టైనా తెలుగులో ఆమెకు సూపర్ ఫ్యాన్స్ ఏర్పడ్డారు. ఈ క్రమంలో రుక్మిణికి రౌడీ హీరో సినిమా ఛాన్స్ వస్తుందని అనుకున్నారు. కానీ ఇప్పుడు రుక్మిణి కాదు ఆ అవకాశం కీర్తి సురేష్ కే ఇచ్చారని తెలుస్తుంది. ఇదే కాదు కీర్తి సురేష్ ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్ట్ వచ్చింది. బలగం సినిమా చేసిన వేణు యెల్దండి నెక్స్ట్ చేయబోతున్న ఎల్లమ్మ సినిమాలో కీర్తి సురేష్ ఆఫర్ పట్టేసిందట. ఈ సినిమాలో హీరోయిన్ పాత్రకు చాలా వెయిట్ ఉంటుందని తెలుస్తుంది. తప్పకుండా ఈ సినిమాలతో అమ్మడు అదరగొట్టబోతుందని టాక్. ఇవే కాదు స్టార్ లీగ్ లో తాను ఉన్నానని అనేలా అమ్మడు ప్రూవ్ చేసుకుంటుంది. తమిళ్ లో మొన్నటిదాకా సినిమాలు చేసిన కీర్తి సురేష్ తెలుగులో చివరగా భోళా శంకర్ సినిమా చేసింది. దసరాలో వెన్నెల పాత్రలో ఇంప్రెస్ చేసిన కీర్తి భోళా శంకర్ తో నిరాశపరచింది. ఇక ఆ తర్వాత నెక్స్ట్ సినిమాలతో మరోసారి ఆకట్టుకోబోతుంది.

ఖుషీ కపూర్ యొక్క రవిషింగ్ పోజులు



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com